# వీఎం బంజర్‌లో భారీ చోరీ



**తాళాలు వేసి ఉన్న ఇంటిలో చోరీకి పాల్పడ్డ దుండగులు.**

**రూ.1.25 లక్షలు నగదు, 80 గ్రాముల బంగారం అపహరణ**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : వీఎం బంజర గ్రామంలో భారీ చోరీ జరిగింది. సోమవారం రాత్రి వీఎం బంజర్ గ్రామంలోని ఒక ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. 80 గ్రాముల బంగారం రూ.1.25 లక్షలు చోరీకి పాల్పడినట్లు బాధితుడు వివరించారు. వివరాలకు వెళితే రాజమండ్రి కి చెందిన కోణాల గోపాలకృష్ణారెడ్డి 15 సంవత్సరాలుగా వియ్యం బంజర్ గ్రామంలో స్థిర పడ్డాడు. గ్రామంలోని రహదారి ప్రక్కన వైష్ణవి క్లినిక్ మొదటి అంతస్తులో ఇల్లు అద్దెకి తీసుకొని స్థిర నివాసం ఏర్పరచుకొని ఫర్నిచర్ ని వాయిదాల పద్ధతిలో అమ్ముతూ వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి 10 గంటల సమయంలో స్వగ్రామం రాజమండ్రికి వెళ్లాడు. 2వ పేజీలో...

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 2, అక్టోబర్ 2024
8 పేజీలు





# ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి

**అతివేగమే ఈ ప్రమాదానికి కారణం..** 2లో

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి అక్టోబర్1)మండల పరిధిలోని భాగ్యనగర్ తండా బోడ్రాస్ కుంట సమీపంలో మంగళవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో అతివేగంతో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా ఒకరి పరిస్థితి విషమంగా మారింది. గాయపడిన వ్యక్తిని ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. సింగరేణి మండలం గుట్టకిందగుంపు గ్రామానికి చెందిన ఉండం సూర్యనారాయణ(45)సుగుణ దంపతులు వారి పనుల రీత్యా ఇల్లందు వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. కారేపల్లి నుండి సమయంలో సింగరేణి సోలార్ ప్లాంట్ లో ఎలక్ట్రికల్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లా వాసి నక్క వెంకటేష్(35) హోలియా తండా చెందిన ధరావత్ రాజు(28) కలిసి బైక్ పై వస్తున్నారు.భాగ్యనగర్ తండా బోడ్రాస్ కుంట సమీపంలోకి సూర్యనారాయణ,వెంకటేష్ బైక్లు పరస్పరం ఢీకొన్నాయి.దాంతో గుట్టకిందగుంపు గ్రామానికి చెందిన ఉండం సూర్యనారాయణ, సుగుణ అక్కడికక్కడే మృతి చెందారు. ఓపెన్ కాస్ట్ సింగరేణి సోలార్ ప్లాంట్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నక్క వెంకటేశ్ కూడా మృతి చెందాడు.వెంకటేశ్ అతివేగంతో వాహనాన్ని ఢీకొట్టడంతోనే ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెప్తున్నారు.ధరావత్ రాజుకు బలమైన గాయాలు కాగా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కారేపల్లి పోలీసు అక్కడకి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## దళారి చేతిలో మోసపోయిన

# దంపతులు మృతి




- అప్పుల బాధతో కలుపు మందు తాగిన భార్య భర్తలు
- హైదరాబాద్ లో చికిత్స పొందుతు మరణం
- దళారి ని నమ్మి 15 లక్షలు పోగొట్టుకున్న రత్నకుమార్
- సాయిరాం తండాలో విషాదఛాయలు

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) దళారి చేతిలో మోసపోయి అప్పుల బాధను తాళలేక కలుపు మందు సేవించిన హలవత్ రత్నకుమార్, పార్వతి దంపతులు చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.సింగరేణి సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తానని ఓ దళారి చెప్పిన మాయ మాటలు నమ్మి అప్పు చేసి రూ 15 లక్షలు పోగొట్టుకున్న రత్న కుమార్ పార్వతి దంపతులు మోసపోయామని గ్రహించి అప్పు ఎలా తీర్చాలో తెలియక కొత్తగూడెం లో తాము అద్దెకుంటున్న నివాసంలో సోమవారం కలుపు మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. కలుపు మందు సేవించిన భార్యాభర్తలను హైదరాబాదులోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స కొరకు కుటుంబ సభ్యులు తరలించారు. 2లో



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- వర్షాలకు నష్టపోయిన పశు యాజమానులకు రూ.15.35 లక్షల సాయం
- అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

2లో



## గంజాయి అక్రమ రవాణా కేసులలో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

**: ఎస్పీ రోహిత్ రాజు**

2లో



## గంజాయి అక్రమ రవాణా కేసులలో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి : ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్ )–** నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న గంజాయి కేసుల గురించి పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు .ఇందులో భాగంగా పెండింగ్లో ఉన్న గంజాయి అక్రమ రవాణా కేసుల ప్రస్తుత స్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గౌరవ కోర్టు వారికి సరైన పత్రాలను సాక్ష్యాదారాలను సమర్పించి నిందితులకు కచ్చితంగా శిక్షపడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మత్తు పదార్థాలను నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన టిజిఎన్ఏబి వారి సలహాలు సూచనలతో ఎప్పటికప్పుడు జిల్లాలో నమోదైన గంజాయి కేసులలో పురోగతిని సాధించాలని



తెలియజేసారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేసుకొని గంజాయి అక్రమ రవాణాను, గంజాయి సేవించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### వర్షాలకు నష్టపోయిన పశు యాజమానులకు రూ.15.35 లక్షల సాయం

### అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–** తీవ్రమైన వర్షాల వల్ల బూర్గంపాడు మండలం లో పశువులను, మేకలను పోగొట్టుకున్న పశు వుల యజమానులకు నష్టపరిహారం కింద తెలం గాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 15.35 లక్షలు సాయం అందజేసినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం బూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర రైతు వేదికలో నష్టపోయిన పశువుల యాజ మానులకు ఈ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాల వల్ల పశువులను, మేకలను, గొర్రెలను నష్టపోయిన ఆదుకునేందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పరిహారాన్ని అందజేసిందని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా ఈ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని ఇది ప్రజా ప్రభుత్వం అని ఆయన అన్నారు.బూర్గంపాడు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేం దుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనేకమైన నిధులను తెప్పిం చడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే తన కర్త వ్యమని ఆయన తెలిపారు. పినపాక పట్టినగర్, ఉప్పు శాక, మోరంపల్లి బంజర, సోంపల్లి తదితర గ్రామాలలో సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. మర్రికుంట గ్రామంలో ఐటిసి పిఎస్పిడి ఆధ్వర్యంలో నిర్మించిన బస్ షెల్టర్ ను ఎమ్మెల్యే పాయం ప్రారంభించారు.ఈ కార్యక్ర మాల్లో బూర్గంపాడు తహశీల్దారు ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్.ఐ. రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గెంపూడి కృష్ణా రెడ్డి, పిసీసీ సభ్యులు తాళ్లూరి చక్రవర్తి,పినపాక నియోజకవర్గం నాయకులు, మాజీ జెడ్పిటిసి బట్టా విజయ్ గాంధీ, బి–బ్లాక్ కాంగ్రెస్ కన్వీనర్ బర్ల నాగమణి, లక్ష్మీపురం,మోరంపల్లి బంజర గ్రామ మాజీ ఉపసర్పంచులు పోతిరెడ్డి వెంకటే శ్వర రెడ్డి, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, పార్టీ మండల నాయకులు భజన ప్రసాద్, కైపు శ్రీనివా సరెడ్డి, భూక్య సేవాలాల్, భూక్య ఆనంద్, పత్తి నరసింహ, దాసరి సాంబయ్య, అలవాల దుర్గా ప్రసాద్, తాళ్లూరి జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ రైతుల కష్టాలు తీర్చిన తుమ్మల

### టన్ను పామాయిల్ ధర పెంపు పట్ల హర్షం



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్) –** పామాయిల్ రైతుల కష్టాలు తీర్చిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తెలంగాణ రైతులు ముఖ్యంగా అశ్వారావుపేట నియోజక వర్గ రైతులు ఋణపడి ఉంటామని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీంతో పేట కాంగ్రెస్ నాయకుల లో నూతన ఉత్సాహం నింపినట్లు పలువురు సంతోషం వ్యక్తం చేశారు. కాగా మంగళవారం అశ్వారావుపేటలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగళ్లపు చెన్నకేశవ రావు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఆలపాటి రామచంద్ర ప్రసాద్లు పామాయిల్ సమస్యలపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి పామాయిల్ రైతుల పరిస్థితి వివరించి, మద్దతు ధర తీసుకురావడంలో మంత్రి తుమ్మల, కాంగ్రెస్ పార్టీ పాత్ర ముఖ్యం అని అన్నారు. రైతులు వారి జీవితాంతం తుమ్మలకు రుణ పడి ఉంటారని, గతంలో టన్ను ధర రూ.12100 ఉండగా మంత్రి చొరవతో రూ. 17వేలకు పెరగడం తో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి, జల్లిపల్లి దేవరాజు, దాసరి నాగేంద్రరావు, కాసాని పద్మ శేఖర్, సత్యవరపు బలగంగాధరావు, ముళ్లగిరి కృష్ణ, పాలవలస జీవనరావు తదితరులు పాల్గొన్నారు.

## విఎం బంజర్లో భారీ చోరీ

మొదటి పేజీ తరువాయి





తిరిగి మంగళవారం రాత్రి బాధితు గోపాలకృష్ణ ఊరు నుండి వచ్చి ఇంటిలోని వెళ్లేసరికి తలుపులు,బీరువా పగలగొట్టి ఉండడం చూసి అవాక్కయ్యాడు. ఇంటిలో చోరీ జరిగిందని లబోదిబోమని పోలీసులని ఆశ్రయించాడు. ఇంటిలో ఎవరూ లేరని గమనించిన గుర్తు తెలియని దుండగులు బిల్డింగ్ పైకి ఎక్కి ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాని లాకర్లను పగలగొట్టి రూ.1.25 లక్షల నగదుని,సుమారు ఆరు లక్షల రూపాయలు విలువచేసే నక్లీసు, చెవి దిద్దులు, రెండు చైన్లు, తెల్ల పూసల గొలుసు, మ్యాటీలు, రూపులు, లాకెట్లు 80 గ్రాముల బంగారపు ఆభరణాలను దొంగిలించినట్లు బాధితుడు గోపాలకృష్ణారెడ్డి ఆవేదనతో తెలిపాడు. బాధితుడి ఫిర్యాదుతో రూరల్ సీఐ ముత్తిలింగం చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

## రాజీవ్ రెడ్డి పదిమందికి ఆదర్శం..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్( పి ఎచ్ డి పట్టా) తీసుకున్న నల్లబోలు.రాజీవ్ రెడ్డి పది మందికి ఆదర్శకుడిగా నిలిచాడు.మండలంలోని లాలపురం గ్రామానికి చెందిన నల్లబోలు.మాధవ రెడ్డి,భాగ్యలక్ష్మి ల కుమారుడు రాజీవ్ రెడ్డి హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీ లో చదువుతూ ఎడ్యుకేషన్ మరియు సోషల్ ఇంక్లుషన్ ఏ స్టడీ ఆన్ ది క్రాస్ సెక్షనల్ ఏనాలసిస్ ఆఫ్ షెడ్యూల్ క్యాష్ట్ అనే అంశంపై చేసిన పరిశోధనకు తనను యూనివర్సిటీ వారు అభినందించారు.ఈ మేరకు పరిశోధన పై డాక్టరేట్ లభిచింది.రాజీవ్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రం విజయవాడలోని కెఎల్ యూనివర్సిటీ లో అసిస్టెంట్ ప్రొపెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.2017లోసెంట్రల్ యూనివర్సిటీ లో ఎం ఏ రాజనీతిశాస్త్రం పూర్తి చేసి 2018 ఎంఫిల్ పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతంలో విద్యను ప్రారంభించిన రాజీవ్ రెడ్డి డాక్టరేట్ లభించటం పట్ల తల్లిదండ్రులు లతో పాటు గ్రామ ప్రజలు అభినందించారు.కార్తీక విద్యాలయం పాఠశాలను నడిపిస్తూ ఉన్నతమైన విద్యకు ప్రోత్సాహించిన తల్లిదండ్రులకు,సహకరించిన కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటానని రాజీవ్ రెడ్డి అభిప్రాయపడ్డారు.



## దళారి చేతిలో మోసపోయిన దంపతులు మృతి

మొదటి పేజీ తరువాయి

పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సోమవారం సుమారు 11 గంటల ప్రాంతంలో దంపతులు ఇరువురు మరణించారు.కుటుంబ సభ్యులు వారి భౌతిక కాయాలను మంగళవారం శవ పంచనామా కొరకు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం వారి పార్థివ దేహాలను సాయిరాం తండాలోని వారి నివాసానికి తీసుకువచ్చారు. రత్నకుమార్ భార్యాభర్తలు ఇరువురు కలుపు మందు సేవించి బలవన్మరణం పొందడంతో సాయిరాం తండాలో విషాద ఛాయలు అలముకున్నాయి.కుటుంబ సభ్యులు బంధువుల రోదనలు మిన్నంటాయి. సింగరేణి ఉద్యోగం పేరిట మోసపోయి ఆత్మహత్య చేసుకున్న రత్న కుమార్ దంపతులను కడసారి చూసేందుకు వచ్చిన పలు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల పేరిట దళారుల చేతిలో మోసపోవద్దని హితవు పలికారు.ప్రభుత్వ రంగ సంస్థల్లో కొందరు దళారులు యువతకు ఉద్యోగాల ఆశ చూపి, నమ్మబలికించి మోసం చేస్తున్నాయన్నారు.అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని యువతను కోరారు.

## నాచారం జగదాంబ జయలింగేశ్వర ఆలయ రాజగోపురం కలశ ప్రతిష్టకు మంత్రి తుమ్మలకు ఆహ్వానం



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** మండల పరిధిలోని నాచారం గ్రామంలో ఉన్న జగదాంబ జయలింగేశ్వర ఆలయంలో నిర్వహించే రాజగోపురం కలిశ ప్రతిష్టకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావును నాచారం గ్రామానికి చెందిన గవర్నర్ జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, పోలీస్ కమాండో నరుకుల్ల త్రినాధ్ లు మంగళవారం ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా ఈనెల మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు ఆలయంలో జరగబోయే విజయదశమి ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ క్రమంలోనే 11వ తేదీన నిర్వహించే రాజగోపురం కలిశ ప్రతిష్టలో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భక్తులు పాల్గొనాలని కోరారు.

# స్పెషల్ డిఎస్సి ఫిజికల్ సైన్స్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌గా కొనిసి శ్రావణి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – సెప్టెంబర్ 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెల్లడించిన డీఎస్సీ ఫలితాలలో అశ్వరావుపేట పట్టణానికి చెందిన కొనిసి శ్రావణి స్పెషల్ డీఎస్సి ఫిజికల్ సైన్స్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ గా విజయం సాధించారు. ఈ క్రమంలోనే డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ గా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సెకండ్ ర్యాంకులో విజయం సాధించి తెలంగాణ రాష్ట్రానికే వన్నెతెచ్చారు. ఈ దిశలోనే సోషల్ వెల్ఫేర్ ఫలితాలలో తెలంగాణ రాష్ట్రానికే మొదటి ర్యాంకులో విజయం సాధించి పుట్టిన ఊరుకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలను సంపాదించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ అశ్వరావుపేట పట్టణంలో ట్రాన్స్ కో డిపార్ట్మెంట్ లో లైన్ ఇన్స్పెక్టర్ గా సేవలందించిన కొనిసి మధుసూదన రావు (లేటు ) కుమార్తెగా తన తండ్రి అడుగుజాడల్లో నడిచి ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందిస్తానని తెలిపారు. తను ఈ స్థాయిలో ఉండటానికి తల్లిదండ్రులు అందించిన సహాయ సహకారాలు మరువలేనివన్నారు. స్టేట్ ఫస్ట్ ర్యాంకులో విజయం సాధించిన కొనిసి శ్రావణి ని ట్రాన్స్ కో.. అధికారులు, గ్రామ పెద్దలు, పలు శాఖల అధికారులు అభినందించారు.

# ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– నేటి నుంచి ఎంగిలి పూల బతుకమ్మ ప్రారంభమవుతున్న సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు ఎంతో ఇష్టంగా పూలను పేర్చి తాము కోరిన కోరికలు ఫలించాలనే నమ్మకంతో ఈ పండుగను ఎంతో పవిత్రంగా భావించి జరుపుకుంటారని హరిప్రియ పేర్కొన్నారు.పువ్వులను పూజించే ఈ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. బతుకమ్మలను పేర్చేందుకు ఎక్కువగా తంగేడుపూలను ఉపయోగిస్తారని, అందుకు గాను తంగేడు పువ్వును రాష్ట్ర పువ్వుగా ప్రకటించి, ఈ బతుకమ్మ ప్రాధాన్యతను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచానికి చాటి చెప్పారన్నారని వివరించారు.

# విద్యార్థులకు రాజకీయ చైతన్యం అవసరం డాక్టర్ సుధాకర్,దేవరకొండ శంకర్





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**– నేడు విద్యార్థులకు రాజకీయ చైతన్యము అవసరమని ఇల్లందు ప్రముఖ విద్యాసంస్థల అధిపతి,ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధాకర్ మాజీ జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకులు దేవరకొండ శంకర్ అన్నారు.స్థానిక ఇల్లందు సిపిఐ కార్యాలయం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ అధ్యక్షతన మంగళవారం జరిగిన వన్ డే వర్క్ షాప్ తరగతులకు ముఖ్యఅతిథిగా డాక్టర్ సుధాకర్,మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు దేవరకొండ శంకర్ పాల్గొని మాట్లాడారు. సమాజంలో విద్యార్థుల పాత్ర గణనీయంగా ఉందని, మంచి ఉన్నతమైన చదువులు చదువుకొని భారత దేశంలో మంచి పౌరునిగా సామాజిక బాధ్యత తో నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా తన కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిర్ణీత వయసులోనే చక్కటి అవకాశాల్ని అందిపుచ్చుకొని కుటుంబానికి ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త పడితే భారతదేశంలో సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చని వారన్నారు. తన జీవితంలో చదువుతున్న క్రమంలో గాని ఉద్యోగానికి వెళు న్న క్రమంలో గాని ఏదైనా సెలక్షన్ కమిటీ లో గాని తన ఓటు తన వేసుకోవడానికి గాని ప్రతి చోట జరుగుతున్న రాజకీయ పరిణామాల్లో విద్యార్థులకు రాజకీయ చైతన్యం కూడా అవసరమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానం ఎంతో అవసరమని తద్వారా ప్రాక్టికల్ గా బ్రతకడం మనిషి నేర్చుకోవడం జరుగుతుందని ఇంకా బ్రిటిష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యావిధానాన్ని అవలంబిస్తూ బానిసత్వ విద్యను మాత్రమే అభ్యసిస్తున్నారని శాస్త్రీయపరమైనటువంటి విద్యా విధానాన్ని అమలు చేయగలిగితే భారతదేశం మరింత అభివృద్ధి చెందుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో వక్తలుగా మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు మన్న న్,సిపిఐ మండల కార్యదర్శి ఉడత ఐలయ్య, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి సాయి, గణేష్, కే సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం- మియాపూర్ బస్ సర్వీసును పునరుద్ధించండి



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– కొత్తగూడెం నుండి మియాపూర్ వయా చంద్రుగొండ– ఎర్రగుంట– వియం బంజర్ బస్ సర్వీసును పునరుద్ధించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేముల హరీష్ కోరారు. మంగళవారం ఆయన కొత్తగూడెం బస్ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తో సమావేశమై మాట్లాడారు. గత రెండు సంవత్సరాల నుంచి నిత్యం అత్యంత ప్రయాణికులతో నడుస్తున్న 8929 బస్ సర్వీస్ రద్దు చేయడం వలన మూడు మండలాల ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని, సర్వీస్ నడుపుటం వలన ఆర్టీసీకి వచ్చే ఆదాయం గురించి చర్చించి అధికారుల అనుమానాలను నివృత్తి చేశారు. త్వరగా సర్వీసును పునరుద్ధించి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, వియం బంజర మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆయన వెంట జూపల్లి కిరణ్, సుధీర్, సురేష్, వెంకటేష్, రామకృష్ణ, శ్రావణ్, శ్రీనివాస్, మీరా, ఉన్నారు.

# తెలంగాణ ప్రజల సాంస్కృతిక చిహ్నం బతుకమ్మ

## ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో గురువారం నాడు బతుకమ్మ పాట పాటల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . విద్యార్థులు రకరకాల పూలను సేకరించి కళాశాల నందు స్వయంగా బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. చిన్నపయ్య మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో కేవలం పూలను ఆరాధిస్తూ తొమ్మిది రోజులపాటు కులాలాకతీతంగా సామాజికంగా నిర్వహించే బతుకమ్మ కేవలం తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకతని, తెలంగాణ ప్రజల సాంస్కృతిక చిహ్నం బతుకమ్మని, బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి. ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి ,పి కృష్ణవేణి, డాక్టర్ బి.నాగేశ్వరరావు, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ శ్రీరామ రాకేష్, పి వెంకటేశ్వర్లు జి శేఖర్, టి రాజు ,బి సరిత ,టి సురేంద్ర కుమార్ ,ఎస్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె . వనజ అధ్యక్షతన మహిళా సాధికారతా విభాగం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులు , అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను మంగళవారం ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆడుతూ, పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతా విభాగం కన్వీనర్ డా. సునీత, నాక్ కోఆర్డినేటర్ డా. పూర్ణచంద్రరావు, ఫిజికల్ డైరెక్టర్ డా. బి. వెంకన్న, డా. విద్యా ప్రవీణ, పి . అనురాధ, డా. సుస్మిత, అనిత, అంజని, డా. వెంకట్, డా. మధు, ఏ. ఓ. శివ జ్యోతి, వెంకటరమణ , అరుణ, శ్రీలత, రేమా, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆటా..పాట సెంటర్లలో సౌకర్యాలు కల్పించాలి



**మహిళలకు ఇబ్బందులు లేకుండా ఘాట్లు సిద్ధం చేయాలి**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)** – బతుకమ్మ ఆటలు ఆడే బస్తీలు, గ్రామాలు, ప్రధాన సెంటర్లలో మున్సిపల్, గ్రామపంచాయతీ శాఖలు సకల సౌకర్యాలు కల్పించాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులకు మంగళవారం ఆదేశించారు. మున్సిపల్ వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, స్థానిక పెద్దల సహకారం తీసుకొని బతుకమ్మ ఆడే సెంటర్లను గుర్తించి ఆ ప్రాంతాల్లో పారిశుధ్యం, విద్యుత్, త్రాగునీరు వంట సౌకర్యాలు కల్పించాలని మహిళల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బతుకమ్మలు వేసే ఘాట్లను సిద్ధం చేయాలనీ, ఎలాంటి ప్రమాదాలు చేటుచేసుకోకుండా నిత్యం సిబ్బందిని పర్యవేక్షణకు ఉంచాలని సూచించారు. ఆకతాయిలపట్ల పోలీసు శాఖా కఠినంగా వ్యవహరించాలని, పండుగను ప్రజలు ప్రశాంతవాతావరణంలో నిర్వహించుకునే విధంగా ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యతను అధికారులు విస్మరించవద్దన్నారు.

## స్టార్ చిల్డ్రన్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను స్టార్ చిల్డ్రన్ హైస్కూల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మను తయారుచేసి బతుకమ్మను ఆరాధించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలోకరస్పాండెంట్ జి.భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అందరూ ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పూల పండగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై.స్వరూప, జి.రమాదేవి, మహేశ్వరి, స్వాతి, గీత, శ్వేత, లక్ష్మి, గీత. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్నాథంను పరామర్శించిన చైర్మన్ దమ్మాలపాటి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామిశెట్టి జగన్నాథం గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై హైదరాబాద్ ఆసుపత్రి నుండి ఇల్లందుకు రావడం జరిగింది. ఈక్రమంలో ఆయనను ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మనగలవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట నాల్గవ వార్డు కౌన్సిలర్ సయ్యద్ ఆజాం, వార్డు సభ్యులు నఈమ్ ఉన్నారు.

## 303 సర్వే నెంబర్‌లో ఉన్న భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలి

### దొంగ పట్టాలు రద్దు చేయాలి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో 303 సర్వే నెంబర్ లో ఉన్న భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలని, దొంగ పట్టాలను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంపత్ నగర్, మిట్టపల్లి గ్రామాల శాఖ మహాసభలు జోగ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు .303 సర్వే నెంబర్ భూముల్లో అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న స్థానిక గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా , భూమి లేకుండానే కొందరికి దొంగ పట్టాలు ఇచ్చారని విమర్శించారు. భూమి లేకుండానే ఇచ్చిన దొంగ పట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవంగా 303 సర్వే నెంబర్ లో ఉన్న భూమి కంటే ఎక్కువ భూమికి పట్టాలు ఇవ్వడంతో ధరణి లో వాస్తవ రైతులకు పట్టాలు రాలేదన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు అగ్రిమెంట్ పత్రాలు సృష్టించి ,చట్ట విరుద్ధం గా పట్టాలు పొందిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడే పుట్టి, పెరిగిన ఆదివాసుల భూములకు హక్కు పత్రాలు ఇవ్వరని, కాని విదేశాల్లో ఉండే స్థానికేతరులకు, అసలు భూమిలేని వారికి మాత్రం పట్టాలు ఇచ్చారని అన్నారు. ఈ భూములన్నీ సమగ్ర సర్వే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పర్యవేక్షణలో జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు పాయం వెంకన్న,జోగ రాంబాబు,పాయం అబ్బయ్య, నాగేశ్వరరావు, సీతమ్మ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్డెన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** గుండాల బాలికల వసతి గృహంలో వార్డెన్ గా విధులు నిర్వహిస్తూ సోమవారం రాత్రి అకాల మరణం చెందిన కుమారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. కుమారి విధి నిర్వహణలో సక్రమంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులను క్రమశిక్షణగా తీర్చిదిద్దుతు అకాల మరణం చెందడం ఏజెన్సీ విద్యాభివృద్ధికి నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన కుమారి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా తో పాటు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బ్యాంకు అప్పుల నుండి రైతులను విముక్తి కల్పించండి

### ఏఐపీకేఎంఎస్ రైతు నేతలు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –**బ్యాంకు అప్పుల నుండి రైతులకు విముక్తి కలిగించాలని, ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ కింద సెటిల్మెంట్ చేసి నామమాత్రపు చెల్లింపులు చెల్లించి రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చినప్పటికీ బ్యాంకర్లు పెద్దగా ప్రచారం చేయకపోవడం వల్ల రైతులకు తెలియక నష్టపోతున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, పిఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ ఆవల కిరణ్ తెలిపారు. మంగళవారం సిపిఐ ఎంఎల్ మాసులైన్ అనుబంధ సంస్థ ఏఐపికే ఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఎల్లన్న భవన్లో జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు బ్యాంకులో అప్పు తీసుకున్నా వాళ్లు అప్పు చెల్లించని పరిస్థితులలో వారికి ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ కింద, సెటిల్మెంట్ చేసి నామమాత్రపు చెల్లింపులు చెల్లించి రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చిన, బ్యాంకర్లు మాత్రం చిన్న ఫ్లెక్సీ పెట్టుకొని బ్యాంకు ముందు కట్టారని ఇది రైతులకు తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర బ్యాంకులో అప్పు ఉన్న రైతులకు ఇప్పటికే వన్ టైం సెటిల్మెంట్ కింద రైతులకు బ్యాంకుల నుండి విముక్తి కలిగిస్తున్నారని, ఇది ఎస్బిహెచ్ బ్యాంకులో పెద్దగా ప్రచారం లేకపోవడం వలన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని తెలిపారు. వెంటనే బ్యాంకర్లు గ్రామసభలు నిర్వహించి లేదా ఆటోమైకు ద్వారా ప్రచారాన్ని నిర్వహించి రైతులను బ్యాంకు అప్పుల నుండి విముక్తి కలిగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్నాభాక రామ్మూర్తి,వై బ్రహ్మంతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటామస్ హెూదా...!

### ఉత్తర్వులు విడుదల చేసిన కాకతీయ యూనివర్సిటీ...



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటానమస్ హెూదాను కల్పిస్తూ ఉత్తర్వులను కాకతీయ యూనివర్సిటీ, డీన్ సిడిసి, వి రామచంద్రన్ చేతులమీదుగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మాకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ డీన్, సిడిసి, వి రామచంద్రన్ మాట్లాడుతూ పాల్వంచ డిగ్రీ కాలేజీ అనతి కాలంలోనే నాక్ "ఏ" గ్రేడ్ సాధించి నవంబర్ 13వ తేదీన యూజీసీ నుంచి అటానమస్ హెూదాను పొందడం జరిగిందని తర్వాత పాల్వంచ డిగ్రీ కళాశాల నుంచి ఎన్ఓసి వచ్చిన తర్వాత నేడు తాము కళాశాలకు స్వయంప్రతి హెూదాహెూకల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కళాశాలకు భవిష్యత్తులో మంచి పేరు ప్రతిష్టలు రావాలని మరెన్నో విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. టీం మెంబెర్స్‌హాప్రొఫెసర్ హనుమంతు, కామర్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ రాజేందర్ లు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలకు హటామస్ హెూదా రావడం వల్ల ఈ ప్రాంత విద్యార్థులకు మరింత ఉత్తమ విద్యను అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అతి తక్కువ కాలంలోనే అటామాస్ హెూదాను సాధించిన కళాశాల సిబ్బందికి ఈ సందర్భంగా వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ కళాశాల సీ గ్రేడ్ నుండి అనతి కాలంలోనే నాక్" ఏ" గ్రేడ్ సంపాదించి ఇప్పుడు అటానమస్ హెూదాను పొంది అనేకమంది పేద విద్యార్థులకు ఉత్తమవిద్యను అందిస్తుందని స్పష్టం చేశారు అనుభవజ్ఞులైన డాక్టరేట్ కలిగిన ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు మొత్తము 35 మంది టీచింగ్ స్టాఫ్ తో కళాశాల పూర్తిగా అటానమస్ హెూదాను సంపాదించిందని అన్నారు. ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో అందరి సహకారంతో మరింత ముందుకు వెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జె మాధవి, సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు, టి అరుణ కుమారి, డి రమేష్, డాక్టర్ వేముల కామేశ్వరరావు, డాక్టర్ కొండలరావు, డాక్టర్ శెట్టి స్వరూపారాణి, పారిల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, పి శ్రీనివాసరావు, ఎన్ శ్రీదేవి, విమల, దీపిక, బాబ్జి ఖాన్, రమేష్, సత్యనారాయణ, ధర్మయ్య, పవన్, కే శ్రీనివాసరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అటనమస్ హెూదా వచ్చిన సందర్భంగా కళాశాల ఆవరణలో బతుకమ్మ వేడుకలను నిర్వహించి కళాశాల టీచింగ్,నాన్ టీచింగ్ ఆనందోత్సాహంతో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

## ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు







### తీరక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడిన విద్యార్థినిలు

### బతుకమ్మ పండుగ చరిత్రను విద్యార్థులకు వివరించిన ఉపాధ్యాయులు

### విద్యార్థులతో కలిసి బతుకమ్మల వద్ద ఆడి పాడిన ఉపాధ్యాయులు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా నిర్వహించే అతి పెద్ద పండుగల్లో బతుకమ్మ పండుగ మొదటిది. ఈ పండుగ తొమ్మిది రోజులపాటు ప్రతి ఇంట్లో ఆడపడుచులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సందడి చేస్తారు. భక్తి శ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తూ ప్రసన్నం చేసుకుంటారు. మంగళవారం చంద్రుగొండ మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు అయినా చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల, అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాల, గుర్రాయిగూడెం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల, తిప్పనపల్లి తండాలోని జిపిఎస్ పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సందడి నెలకొంది. గ్రామాల్లో ఉన్న వివిధ రకాల పువ్వులను విద్యార్థులు ఉపాధ్యాయులు సేకరించి, పాఠశాలలో అందరూ ఒక దెగ్గర కూర్చొని బతుకమ్మను పేర్చారు. పసుపుతో గౌరమ్మను తయారుచేసి పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, బతుకమ్మ పాటలకు ఆడి పాడారు. అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. బతుకమ్మ పండుగను అందరూ సంతోషం నిర్వహించుకోవలని తెలిపారు. ఆడపడుచులు సందడి చేసే ఈ పండుగకి బతుకమ్మ సాంప్రదాయం సంస్కృతి తెలిపే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలు నిర్వహించటం చాలా సంతోషంగా ఉన్నదని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం డి వాజీద్, అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎన్ వెంకటేశ్వర్లు, ఎం అనసూర్య, గుర్రాయిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ, కృష్ణకుమారి, తిప్పనపల్లి జిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇస్లావత్ వీరన్న, సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లత దాసరి మణి, దాసరి రామారావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో హెూరెత్తిన బతుకమ్మ సంబురం

**-బతుకమ్మలను పేర్చి ఆటాపాటల్లో విద్యార్థినీల హుషారు**
**-పూజలు, చప్పట్లు, తాళాలు నృత్యాలతో బతుకమ్మ వేడుకలు**

ఖమ్మం (సూర్య బ్యూరో):
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తున్న బతుకమ్మ సంబురాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళ వారం హెూరెత్తాయి. పాఠశాల చిన్నారులు మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మలను శోభాయ మానంగా పలు రకాల పూలతో పేర్చి బతుకమ్మకు గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల మైదానంలో తాము రూపొందించిన బతుకమ్మలను ఉంచి వలయాకారంలో బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా చప్పట్లు తాళాలతో నృత్యాలతో వేడుకల్లో పాల్గొ న్నారు. ఒక్కేసి పువ్వేసి చందమామ, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పలురకాల గేయాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయునీలు పాఠశాల నుంచి బతుకమ్మలతో పాఠశాల మైదానం వరకు ప్రదర్శనతో కనువిందు చేసి సంబురాలు నిర్వహిం చారు. పలు రకాల నైవేద్యాలను గౌరీ మాతకు నివేదన చేసి అనంతరం నైవేద్యాలను అందరికీ పంచి ఆనందోత్సవాలతో బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పారు. అనంతరం బతుకమ్మలను నీళ్లలో నిమజ్జనం చేసే ప్రక్రియ ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పా ండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు మన రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తూ విశ్వవ్యాప్తంగా ప్రతిష్టను పెంచుతున్నాయన్నారు. పుష్పాలనే భగవం తునిగా భావించి కొలిచే అరుదైన పర్వదినం బతుకమ్మ సంబరాల ద్వారా తొమ్మిది రోజులు నిర్వహిస్తున్నామన్నారు. తొలి రోజు జరిపే ఎంగిలిపూల బతుకమ్మ మొదులుకొని చివరి రోజున జరిపే సద్దుల బతుకమ్మ వేడుకల వరకు మహిళలంతా సమైక్యతను, అనుబంధాలను, ఆప్యాయతను, ఆనందాలను పంచుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.






# జాతీయ యువజన ఉత్సవాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల హవా




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన పోటీ లలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో జాతీయ స్థాయి విజేతలుగా నిలిచారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి ఈ పోటీలు ఎంతగానో దోహదప డతాయని, యస్.బి.ఐ.టి. విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో ప్రధమ మరియు ద్వితీయ స్థానాలను గెలుచుకోవడం ఎంతో హర్షనీయమని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ మా విద్యార్థుల ప్రాజెక్టులు సాంకేతికతను నవ సమాజ శ్రేయస్సుకు వినియోగపడేలా రూపొందించడం గర్వనీయమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులకు అభినందనలను తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా౹౹ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. యన్. శ్రీనివాసరావు, డా౹౹ కె. అమిత్ బింధాజ్, డా౹౹ జె. రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు







**ఖమ్మం, సూర్య బ్యూరో.**
ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్ళగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ సాంప్రదాయ దుస్తులను ధరించి, చక్కగాపూల తోటి బతు కమ్మను పేర్చి అమ్మవారికి పూజ చేసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోలాటం వేస్తూ ఆనందంతో బతుకమ్మ సంబ రాలు జరుపుకున్నారు .తెలంగాణ పండుగైన బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపేట శ్రీధర్ , డైరెక్టర్ శ్రీ విద్య ,డీ.జి.ఎం చేతన్ ,అకాడమీ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ నీరజా , డీన్ సైదుబాబు , ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతీ ,పిపిటి కోఆర్డినేటర్ గౌతమి , ప్రైమరీ ఇన్చార్జి రేణుక ,పి పి టి ఇంచార్జి గీత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .

# కారేపల్లిలో వీధి కుక్కల దాడిలో గోర్రెలు మృతి...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్1) కారేపల్లి గ్రామంలోని యాదవ బజార్లో గొర్రెలే జీవనాధారంగా బ్రతుకుతున్న జంగా మధు కుటుంబానికి చెందిన సుమారు21గొర్లు రాత్రి వీధి కుక్కలు స్వైర విహారం చేయడం వల్ల కుక్కల దాడిలో మృతి చెందాయని గొర్ల యజమాని తెలిపారు. వీటి విలువ సుమారుగా మూడు లక్షల రూపాయలు ఉంటుందని గొర్ల యజమాని వాపోయారు. ఈ సంఘటన తెలుసుకున్న స్థానిక టిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి 5000రూ ఆర్థిక సాయం అందించారు. అధికారులతో మాట్లాడి వీధి కుక్కలపైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరుకుంటునాను. ఈ కార్యక్రమంలో కలియుల్లా ఖాన్ తుపాకుల దుర్గ జంగం నాగేశ్వరావు పొలిక కోటయ్య రమేష్ సాయి మధు తదితరులు పాల్గొన్నారు.

# నూతన లారీ యూనియన్ కి శుభాకాంక్షలు తెలిపిన

## -ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



సత్తుపల్లి పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు సత్తుపల్లి లారీ యూనియన్ ఎన్నికల్లో గెలిచిన అధ్యక్షులు రావి నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు - షేక్ ఖలీల్, కార్యదర్శి కొండపల్లి రమేష్ రెడ్డి, ఉప కార్యదర్శి - పాలకుర్తి దాసు, కోశాధికారి - షేక్ మౌలాలి. సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కలుసుకున్న లారీ యూనియన్ నూతన ప్యానల్ సత్తుపల్లి లారీ యూనియన్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన ప్యానల్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ లారీ యూనియన్ సమస్యలు కు ఎల్లప్పుడూ మా సహాయ సహకారాలు అందిస్తాము అని తెలిపారు ఈ కార్యక్రమం లో లారీ యూనియన్ నూతన ప్యానల్, లారీ యూనియన్ సభ్యులకు, యాజమాన్యం పాల్గొన్నారు.

# మండలంలో ప్రాథమిక పాఠశాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 1)మండల పరిధిలోని మోకాళ్ళ గుంపు గ్రామంలో మంగళ వారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ "బతుకమ్మ"పండుగ వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థులచే వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మ లను క్రమ పద్ధతిలో పేర్చి బతుకమ్మలను డీజే సాంగ్స్ తో ఆటపాటలతో నృత్యాలతో అంగరంగ వైభవంగా ఆనందోత్సవాలతో గ్రామ సమీపంలో ఉన్న చలియేటి వాగులో తను తీసుకుపోయిన పథకములను ఆ నీటిలో నిమజ్జనం చేసి బతుకమ్మను సాగనంపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాధమ్మ,అంగన్వాడి టీచర్ లీలావతి,మహిళా సంఘ నాయకురాలు రమణ,రోజా,రజిని, సుజాత లక్ష్మి, సమ్మక్క విజయ కుమారి, అనూష,యూత్ తదితరులు పాల్గొన్నారు గ్రామ సమీపంలో ఉన్న సెలయేట్లో బతుకమ్మలను విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ మహిళలు నిమజ్జనం చేశారు.

# వయో వృద్ధులు తమ జీవిత అనుభవాలను యువతరానికి అందించాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-వృద్ధులతో ఎల్లప్పుడూ కృతజ్ఞతా పూర్వకంగా ఉండాలి**
**-జిల్లా ఆసుపత్రిలో వయో వృద్ధులకు ప్రత్యేక విభాగం ఏర్పాటుకు చర్యలు**
**-కలెక్టరేట్ లో వృద్ధుల సహాయార్థం అవసరమైన చర్యలు**
**-సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి**
**-అంతర్జాతీయ వయోవృద్ధుల, అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వయోవృద్ధులు తమ జీవిత అనుభవాలను యువతరానికి అందించాలని, యువత తమ ఇంట్లో ఉన్న వృద్ధులతో, పెద్దవాళ్లతో ఎల్లప్పుడూ మాట్లాడుతూ, వారి అనుభవాలను నేర్చుకోవాలని, నేటి సమాజం ఈ స్థాయికి చేరుకునేందుకు దోహదపడిన వారికి యువత ఎల్లప్పుడూ కృతజ్ఞతాపూర్వకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక టి.టి.డి.సి. సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ, ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజం కొంత నిలబడిందంటే దానికి కారణం నేటి వృద్ధులు, గత 40, 50 సంవత్సరాలుగా చేసిన కృషి, వేసిన పునాది కారణమని అన్నారు. నేడు దేశం ఆర్థికంగా, సామాజికంగా ఎదిగి ఈ స్థాయికి చేరుకోవడంలో భాగస్వామ్యం వహించిన వయో వృద్ధులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. వయో వృద్ధులతో నేటి యువత సమయం గడపాలని, మన తాత, అమ్మమ్మ, నానమ్మలతో గడిపే సమయం వల్ల మనకు మంచి పరిజ్ఞానం, జీవిత అనుభవాలు వస్తాయని, వృద్ధులకు సైతం మనం గడిపే సమయం చాలా ఉత్సాహం, సంతోషం కల్గిస్తాయని అన్నారు. వయో వృద్ధులకు ఉన్న అనుభవాల ను యువతరానికి అందించాలని కలెక్టర్ కోరారు. కుటుంబ బంధా లను బలోపేతం చేయడానికి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలలో వారానికి ఒక రోజు రెస్పెక్ట్ ఫర్ ఎల్డర్స్ రోజుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వయో వృద్ధులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక డాక్టర్లు, విభాగం కన్సల్టేషన్ సమయం ఏర్పాటు చేయబోతున్నామని, మరో 2 వారాలలో ప్రారంభిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేకంగా అటెండర్, వీల్ చైర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సీనియర్ సిటిజన్స్, తమ హక్కులపై అవగాహన కల్గి ఉండాలని కలెక్టర్ అన్నారు. రాబోయే వారం దీనిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సీనియర్ సిటిజన్స్ చట్టం విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సీనియర్ సిటిజన్స్ చట్టంపై వచ్చే కేసులను ఎప్పటికప్పుడు సకాలంలో డిస్పోస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి మాట్లాడుతూ, గతంలో ఆడపిల్లలు విద్యకు దూరంగా ఉండేవారని, నేటి సమాజంలో మహిళలు పీజి, డాక్టరేట్ వంటి ఉన్నత స్థాయి చదువులు చదువుతూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఈ మార్పుకు కారణమైన మన పెద్దలకు, వృద్ధులకు ధన్యవాదాలు తెలపాలని అన్నారు. నేటి బాలికలు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులకు సంయుక్తంగా అవగాహన కల్పిస్తామని, సీనియర్ సిటిజన్ కేసులు వచ్చినపుడు ఎలా డీల్ చేయాలి, ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సంవత్సరం లోపు కనీసం 50 మంది వృద్ధులకు ఉపయోగంగా,ఆహ్లాదంగా ఉండే విధంగా ఓల్డేజ్ హెూం నిర్మిస్తామని అన్నారు. అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ 10 మందిని జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి, జిల్లా సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు వి. చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి జనార్దన్, వయోవృద్ధులు, వయోవృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.









# రూ. 2.80 కోట్ల విలువ చేసే గంజాయి దాహనం..

**-ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో**
**-1120 కేజీల కేజీల గంజాయి దగ్ధం**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జి ల్లాలోని ఆరు ఎక్సైజ్ పోలీషన్ల పరిధిలో 72 కేసుల్లో పట్టుకున్న 1120 కేజీల గంజాయిని ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం దాహనం చేశారు. ప్రభుత్వ అనుమతి కలిగిన Aws కన్సల్టింగ్ లిమిటేడ్ గోపాలపేట తల్లాడ మండలంలో దాహనం చేశారు. ఖమ్మం, 1, 2, నేల కొండపల్లి , వైరా, మధిర, సత్తుపత్తి అబ్కారీ స్టేషన్ పరిధిలో 72 కేసుల్లో పట్టుబ డిన గంజాయిని దగ్ధం చేశారు. గంజాయి దగ్ధం కార్యక్రమంలో అసిస్టేంట్ కమిషనర్ గణేష్, ఏఈఎస్ వేణుగోపాల్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ల సీఐలు పాల్గన్నారు. ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 40 కేసుల్లో 484 కేజీల గంజాయి, ఖమ్మం 2 స్టేషన్‌లో 15 కేసుల్లో 170 కేజీలు, నేటలకొండపల్లి స్టేషన్‌లో ఒక కేసులో 140 కేజీలు, వైరా స్టేషన్‌లో ఆరు కేసుల్లో 90 కేజీలు, మధిర స్టేషన్ పరిధి లో 9 కేసుల్లో 224 కేజీలు, సత్తుపల్లిలో ఒక కేసులో 10 కేజీల గంజాయిని ఎక్సైజ్ తీసుకొని డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో గంజాయిని దాగ్ధం చేశారు.

# ఇందిరా డెయిరీ పనుల్లో వేగం పెంచాలి

**-మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలి**
**-ఉపాధిహామీ క్రింద అడిగిన వారందరికీ పని కల్పించాలి**
**-అధికారులతో సమీక్ష నిర్వహించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇందిరా డెయిరీ ఏర్పాటుకు సంబంధించి చర్యలు వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివో, ఎంపీవో, డిపిఎం, ఏపీఎం, పంచాయతీ రాజ్, విద్యుత్ అధికారులతో ఇందిరమ్మ డెయిరీ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఇందిరమ్మ డెయిరీ కి సంబంధించి పాల సేకరణ కేంద్రాల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాల్లో మిల్క్ చిల్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు స్థల సేకరణ చేసి, విజయ డెయిరీ వారిచే కావాల్సిన పరికరాల సేకరణ పూర్తి చేయాలన్నారు. ప్రతి రైతుకు సంబంధించి బ్యాంక్ ఖాతా నెంబర్ల సేకరణ జరగాలని, ఒక పుస్తకం అందించి, లావాదేవీలన్ని ఆ పుస్తకంలో నమోదు చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో సమన్వయం చేసుకొని, డ్రిప్ తదితర పథకాల లబ్ది పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్ల ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు. డిమాండ్ ఉండి, లాభదాయకంగా ఉన్న యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టలన్నారు. మండల మహిళా





సమావేశాలకు ఎంపిడివో, ఎంఇఓ, వైద్యాధికారి, సిడిపిఓ తదితర మండల అధికారులు పాలో నాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నర్సరీలకు సంబంధించి ఆయా ప్రదేశాల్లో డిమాండ్ ఉన్న మొక్కల పెంపకం జరిగేలా చూడాలన్నారు. అవెన్యూ, హెూమ్ స్టెడ్ కు కొన్ని మొక్కలు ఉంచుకొని, మిగతావి ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా పెంచుతున్న మొక్కలు అందించేలా నర్సరీల్లో పెంచాలన్నారు. హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడిల్లో న్యూట్రీ గార్డెన్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల అవసరం ఉన్న చోట్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో, మార్కెట్ ప్రదేశాల్లో కమ్యూనిటీ టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ప్రదేశాలు గుర్తించి ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి అడిగిన వారందరికీ పనులు కల్పించాలన్నారు. లేబర్ బడ్జెట్ పై దృష్టి పెట్టాలన్నారు. క్షేత్ర పర్యటన లో ఉపాధిహామీ పనుల తనిఖీలు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, మెప్మా పిడి, ఎంపిడివో లు, ఎంపీవో లు, డిపిఎం లు, ఏపీఎం లు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి....

-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
-అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 వరకు పైలెట్ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణ
-అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ, నూతన యూ.డి.ఏ. ఏర్పాటు ప్రతిపాదనలు సమర్పించాలి
-ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి
-సజావుగా ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు
-ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్.ఆర్.ఎస్, యూ.డి.ఏ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రి











**ఖమ్మం, సూర్య బ్యూరో.**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థ వంతంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లతో, మంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమీక్షలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా.పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలుపై తదితర అంశాలను ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారులు రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించి, ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన, వీటి వల్ల వచ్చే ఫలితాలపై నివేదిక అందించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2 గ్రామ పంచాయతీలు లేదా 1 గ్రామ పంచాయతీ, 1 డివిజన్ తీసుకుని పైలెట్ విధానం ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని అన్నారు. అక్టోబర్ 3న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, అక్టోబర్ 8న సాయంత్రం నాటికి పైలెట్ మోడ్ లో వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ అమలులో వచ్చే లోపాలను సవరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఈ కార్డు కీలకం అవుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, డిజిటల్ కార్డులో వివరాల నమోదుకు సంబంధించి ఐటీ పరమైన అంశాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు నిపుణులు కేటాయిస్తామని అన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు కంప్యూటర్ లో నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో జారీలో ఎదురయ్యే ఇబ్బందులను పైలెట్ ప్రాజెక్టుల ద్వారా తెలుసుకొని వాటిని సవరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. సంబంధించి ఆశించిన మేర ఫలితం రాలేదని, ప్రభుత్వం పాలసీ పరమైన నిర్ణయం తీసుకుని 3 నెలలు గడిచిందని, ఇప్పటికీ దరఖాస్తుల పరిష్కారం చేయకపోవడానికి గల కారణాలను తెలియజేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులకు సంబంధించి అర్హులను మాత్రమే ఆమోదించాలని అన్నారు. జిహెచ్ఎంసి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దసరా కంటే ముందు లబ్ధిదారులను ఫైనల్ చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఇంఛార్జి మంత్రి చైర్మన్, కలెక్టర్ కన్వీనర్ గా కమిటీ ఏర్పాటు చేసుకొని లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సన్న వడ్ల కొనుగోలు సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా పాటించాలని, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లను బియ్యంగా మార్చి జనవరి మాసం నుంచి సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తామని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, కుటుంబంలో ఉన్న మహిళ పేరు మీద ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఒక వ్యక్తి ఒకే కుటుంబంలో ఉండే విధంగా ఫ్యామిలీ కార్డుల రూపకల్పన ఉండాలని, రెండు కార్డులలో ఒకరి పేరు రావద్దని అన్నారు.అక్టోబర్ 3 నుంచి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 ప్రాంతాలను పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని, దీనికోసం అర్బన్ ప్రాంతాల్లో ఆర్.డి.ఓ, రూరల్ ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయిని గుర్తించి వారి పర్యవేక్షణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివరాలు సేకరణ పూర్తి కావాలని, దీనికి అనుగుణంగా గ్రామాలు, పట్టణ వార్డు లోని కుటుంబాల సంఖ్య ఆధారంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలనీ సీఎస్ కలెక్టర్ కు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన గ్రామాలు డివిజన్ నుంచి ప్రతి కుటుంబం వివరాలు సేకరించి వివరాల నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి రావాలని, ఆదాయ పరిమితి తో సంబంధం లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ, నూతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీరూపకల్పనకు ప్రతిపాదనలు సమగ్ర సమాచారంతో అందించాలని సీఎస్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో ఏజెన్సీ ఏరియాలను కలుప వద్దని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అర్హులైన లేఔట్ క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ సమయంలో చెరువుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. పరిధిలో ఉంటే క్రమబద్ధీకరణ చేయవద్దని, దీనికి సంబంధించి నీటి పారుదల శాఖ అధికారుల మద్దతు తీసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎస్.డి.ఆర్.ఎఫ్. మార్గదర్శకాల ప్రకారం మరమ్మత్తుకు గురైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు మొదలగు భవనాల వివరాలు పకడ్బందీగా అందజేయాలని, ఆ వివరాల ప్రకారం బడ్జెట్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకునేందుకు విడుదల చేసిన నిధులను పరిహారం అందించేందుకు, అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టేందుకు, ప్రజా సంచార ప్రదేశాల్లో చెత్త తొలగింపుకు, త్రాగునీటి పైప్ లైన్ పనుల పునరుద్ధరణ పనులకు వినియోగించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. సన్న వడ్ల కొనుగోలుకు క్వింటాల్ కు 500 రూపాయలు అధికంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అక్టోబర్ 15 నాటికి పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన మౌళిక వసతులను కల్పించాలని అన్నారు. సన్న వడ్ల గుర్తింపు ప్రభుత్వ మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ కోసం ఖమ్మం జిల్లాలో ఉన్న 5 నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని, అసెంబ్లీ నియోజకవర్గంలో కేటాయించిన బృందాలకు అవసరమైన అవగాహనను వెంటనే అందజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు ఇళ్ల లక్ష్యాలను కేటాయించి ఉదయం, సాయంత్రం వారి పనితీరు పర్యవేక్షించాలని, ఇంటింటికి తిరిగి ఆఫ్ లైన్ లో పూర్తి వివరాలు సేకరించి సర్వే చేపట్టాలని, దీనికి తగిన విధంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, మునిసిపల్ కమిషనర్లు రవిబాబు, వేణు, అహ్మద్ షఫీఉల్లా, అధికారులు, పాల్గొన్నారు.

# తెలంగాణ పామ్ ఆయిల్ రైతులకు ముందే దసరా పండగ

## -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రూ. 17,043 కు పెరిగిన పామాయిల్ గెలల ధర పామాయిల్ రైతుల కుటుంబాలలో ముందే వచ్చిన దసరా పండగ పామాయిల్ రైతులకు అధిక ధరలను అందించి, రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో, ముడిపామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామ్ ఆయిల్ రైతులను ఆదుకొను విధంగా చర్యలను తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కోరిన విషయం తెలిసిందే.ఇందుకనుగుణంగా, కేంద్రప్రభుత్వం ఇటీవల ముడి పామా యిల్ పై దిగుమతి సుంకాన్ని 5.5 % నుండి 27.5 % కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనివలన ముడిపామాయిల్ గెలల ధర రూ. 14,392 నుండి అమాంతం రూ. 2651 పెరిగి ప్రస్తుతం రూ. 17,043 చేరుకుంది. పెరిగిన ధరలు ఈ నెల నుంచే అమలులోకి రానున్నాయి. దీనివలన రైతులకు ఈ నెలలలో అదనంగా రూ. 12 కోట్లు లబ్ధి చేకూరనుంది. గతంలో ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడం వలన ఆయిల్ పామ్ గెలల ధర తగ్గి రైతులు నిరాశ పడడమే కాకుండా, కొత్తగా ఆయిల్ పామ్ వైపు సాగు వేయాలనుకున్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపించిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.ఇది దృష్టిలో ఉంచుకుని, ఇటీవల మన రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ విషయంపై మంత్రి వర్యులు తుమ్మలతో పాటు ఆయిల్ పామ్ రైతులు కూడా ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో సెప్టెంబర్ 13 న కేంద్ర ప్రభుత్వం ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5 % నుండి 27.5 % కు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో 44,444 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుండి సాలీన 2.80 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల దిగుబడి రావడం జరుగుతుంది.. ఈ ధరల పెరుగుదల వలన 9,366 మంది ఆయిల్ పామ్ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు.పామ్ ఆయిల్ దిగుమతిపై



భారత ప్రభుత్వానికి సంవత్స రానికి 80 వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఖర్చవుతుందని, దిగుమతి సుంకాలు విధించడం వలన దేశంలోని పామ్ ఆయిల్ రైతులు, ముఖ్యంగా తెలంగాణ పామ్ ఆయిల్ రైతులు ప్రయోజనం పొందుతారని, అంతేకాకుండా గెలల ధరల పెరుగుదల వలన నూతనంగా రైతులు పామ్ ఆయిల్ వైపు మొగ్గు చూపే అవకాశం ఏర్పడనుందని మంత్రివర్యులు పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం (31) జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టేందుకు (14) కంపెనీలకు అనుమతులివ్వడం జరిగిందని, ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.23 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగు కిందకు తీసుకురావడమైందన్నారు. పెరిగిన ధరల నేపథ్యంలో రాష్ట్రంలో చాలా మంది రైతులు పామాయిల్ సాగు వైపు చూసే అవకాశం ఉందని, కావునా ఆయిల్ పాం కంపెనీలు ఇందుకోసం సన్నద్ధం కావాలని మంత్రిగారు కోరారు. పామ్ ఆయిల్ సాగు చేయాలనుకునే రైతుల కోసం పామాయిల్ మొక్కలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పామాయిల్ రైతుల సంక్షేమం, ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎళ్లవేలలా కృషి చేస్తుందని, ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపేర్కొన్నారు.

# పాలడుగు శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరే ముహూర్తం ఖరారు

**-మాజీ మంత్రి చంద్రశేఖర్ తో కలిసి సి.ఎం. ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో భేటీ**

**-త్వరలోనే ముఖ్యమంత్రితో తో భేటీ**

**-పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో తమ అనుచరులతో భారీఎత్తున చేరిక**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రధాన అనుచరులు, ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు పాలడుగు శ్రీనివాస్, మహాజన్ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ మహిళ అధ్యక్షురాలు మేరీ మాదిగలు ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి తో మాజీ మంత్రి చంద్రశేఖర్ పలువురు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులతో కలిసి కాంగ్రెస్ లో చేరే అంశాలపై చర్చించినట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి అపాయిట్ మెంట్ తీసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వేం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు పాలడుగు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో పార్టీలో చేరనున్నారు.

**కాంగ్రెస్ తోనే అణగారిన వర్గాల అభివృద్ధి సాధ్యం**

ఽకాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని పాలడుగు శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటివరకు దళిత బహుజనులలో సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం కాంగ్రెస్ తోనే సాధ్యమైందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

**గార్ల మండలం రాంపురంలో ఫాఖాలయేటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం వినతి**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం తమ సొంత గ్రామం రాంపు రంలో పాకాల ఏటిపై హై లెవెల్ వంతెన నిర్మించాలని ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కోరారు. ఎన్నో ఏండ్లుగా పాకాల ఏటిపై హై లెవెల్ వంతెన కోసం అనేక ధర్నాలు రాస్తారోకో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ గత పాలకులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పాకాలఏటి పై నిర్మించిన చెక్ డ్యాం పొంగి పొర్లడం తో రాంపురం తో పాటు మరి కొన్ని గ్రామాలకు రాకపోకలు బంద్ అయి అసౌకర్యం కలుగుతుందని తెలిపారు.దీనివలన అనేక గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించే పాకాల ఏటి పై నిర్మించిన చెక్ డ్యాం భారీ వర్షాలకు పొంగిపొరు ్లతూండడం తో రాంపురం,



మద్దివంచ గ్రామాలు , మన కొన్ని తండాలకు రాకపోకలు నిలిచిపోతా యని,దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని చేపట్టాలని కోరారు. అనేక సంవత్సరాలుగా తక్కువ ఎత్తులో ఉన్న చెక్ డ్యాం పై వరదనీరు అధికంగా ప్రవహిస్తుండడం తో సుమారుగా 20 గ్రా మాల ప్రజలు రహదారి సౌకర్యం లేక డోర్నకల్, బయ్యారం ప్రాంతాల మీదు గా వ్యయ ప్రయాసలకు ఓర్చి రాకపోకలు సాగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అనేక మంది వరదనీటి లో పడి చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా వేంనరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్ళి త్వరలోనే పాకాల ఏటిపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

## శతాధిక వృద్ధురాలు మృతి..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్1) మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు వడ్డే శాంతమ్మ (101) సోమవారం రాత్రి మృతి చెందారు.ఆమెకు ఏడుగురు కుమార్తెలు,ఒక కుమారుడు సంతానం.మనుమలు,మనువరాళ్లు, ముని మనవలు,ముని మనవరాళ్లు కలిపి వందమందికి పైగా కుటుంబ సభ్యులున్నారు..మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తేజ నాయక్ ఆమె కుమారుడు సీపీఐ మాస్ లైన్ నేత వడ్డే వెంకటేశ్వర్లుకు సానుభూతి తెలియజేశారు.

## యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**

ముదిగొండ మండలం ఎడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పిల్లల ందరూ సాంప్రదాయ దుస్తులను ధరించి చక్కగా పూల తోటి బతు కమ్మను పేర్చి అమ్మవారికి పూజ చేసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోలాటం వేస్తూ ఆనందంతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ పండుగైన బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.నాగలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లా, ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జాతిపిత మహాత్మా గాంధీ జీవితం మనందరికీ స్ఫూర్తి

**– మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జాతిపిత మహాత్మా గాంధీ జీవితం మనందరికీ స్ఫూర్తి అని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు.

గాంధీ సత్యం, అహింస, సామరస్య విధానాలు మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలందరికీ మార్గదర్శకంగా నిలిచారన్నారు. స్వం ాజ్యం కోసం గాంధీజీ చేసిన పోరా టం నేటి సమాజంలోనూ స్ఫూర్తిగా నిలుస్తోం దన్నారు. గాంధీ మహాత్ముడు తన సిద్ధాంతాలతో బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడారని పేర్కొన్నారు. దేశ ప్రజలను శాంతి, అహింస, సత్యాగ్రహం వైపు నడిపి ంచి, మన దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధింప జేశారని గుర్తుచేశారు. ప్రపంచ మానవాళికి అవసరమైన సిద్ధాంతాలను గాంధీజీ బోధించడమే కాకుండా, ఆ బోధనలను స్వయంగా ఆచరించి చూపారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర సాధనకు కేసీఆర్ పోరాటం చేశార న్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగ ుణంగా, తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ గ్రామ స్వరాజ్యం సాధన కోసం నిరంతర కృషి చేసారని, పల్లెల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని గాంధీజీ కలల ను కేసీఆర్ నిజం చేస్తూ, పల్లె ప్రగతి వంటి పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా గ్రామీ ణ సమాజంలో స్వావలంబనను ప్రోత్సహిస్తూ, పల్లెల అభి వృద్ధి ద్వారా గాంధీ ఆశయాలను సాకారం చేస్తూ, నాడు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా నిలిపారని తెలిపారు.మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం మనందరి బాధ్య త అని, ఆయన చూపిన మార్గం, సమాజంలో ఆర్థిక, సామాజిక సమా నత్వం కోసం నడిపిన ఉద్యమం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ గాంధీ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పాటిస్తూ, అహి ంస, శాంతి, సత్యం మార్గంలో మన సాగుదామని నామ పిలుపునిచ్చారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



కలుపు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెనుబల్లి మండలం చోటు చేసు కుంది. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన శీలం కృష్ణారెడ్డి (35) అనే వ్యక్తి సోమవారం రాత్రి టేకులపల్లి నుండి కుప్పెనకుంట్ల వెళ్లే మార్గ మధ్యలో ఇటుకుల బట్టిల సమీపంలో కలుపు మందు తాగి తాను చనిపోతున్నట్లు కుటుంబ సభ్యులకు చరవాణి ద్వారా తెలిపాడనిస్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఆ ప్రదేశానికి చేరుకొని అతని జాడ తెలుసుకోవడం ప్రయత్నించగా చీకటిగా ఉండడంతో కృష్ణారెడ్డి జాడ తెలియ రాలేదు. మంగళవారం ఉదయం ఆ ప్రదేశమునకు వెళ్లి వెతకడంతో విగత జీవుడై కనిపించాడు. మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబంలో ఆస్తి వివాదం చోటుచేసుకుని మనస్థాపనతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. వియం బంజర్ ఎస్ ఐ కే వెంకటేష్ దర్యాప్తు చేపట్టారు.

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బతుకమ్మ (పూల పండుగ) పండుగ సందర్భంగా

**– తెలంగాణ ఆడబిడ్డలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు**



**సూర్య (మేజర్ న్యూస్):**

ఆడబిడ్డలందరూ వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఒక చోట గుమిగూడి ఆనందోత్సవాల మధ్య ఆడుతూ పాడుతూ తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపు కునే పండుగ అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.తెలంగాణ ప్రాంతంలో ఆనాదిగా జరుపు కుంటున్న ఈ పండుగకు కేసీఆర్ నాయకత్వాన ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం సందర్భంగా బతుకమ్మ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప గుర్తింపు వచ్చిందని ఎంపీ వద్దిరాజు వివరించారుబతుకమ్మ పండుగ సందర్భంగా కేసీఆర్ పాలనలో పేదింటి ఆడబిడ్డలకు చీరలు బహుమతిగా అందజేసి గౌరవించడం జరిగిందని గుర్తు చేశారుభక్తి ప్రపత్తులతో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవలసిందిగా ఆడబిడ్డలను ఎంపీ రవిచంద్ర కోరారు.

# వీరభద్రరావు దంపతులను సత్కరించిన సి.పి

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**



జిల్లా పోలీసు శాఖలో ఏ ఆర్ ఎస్ ఐగా విధులు నిర్వహిస్తూ రిటైర్డ్ అయిన అల్లు వీరభద్రరావు అల్లు విజయలక్ష్మి దంపతులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళ వారం పుష్పగుచ్ఛం ఇచ్చి శాలు వా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తించి పోలీస్ శాఖకు వన్నెతెచ్చారని కొనియాడారు. పోలీస్ విధులలో అనేక ఆటుపోట్లు ఎదురవుతాయని వాటిని అధిగమించి ఇంతకాలం సేవలు అందించిన అల్లు వీరభద్రరావు సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లు నరేష్ కుమార్, ప్రసాదరావు, ఆర్ఐలు కామరాజు, సురేష్, వెంకటేశ్వర్లు, రఫీ, వెంకటేశ్వర్లుతో పాటు అల్లు వీరభద్రరావు కుమారుడు రణధీర్, కోడలు కావ్య, మనవడు తక్ష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురుపాదుక పీఠం ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

శ్రీ గురుపాదుకా పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం రోజు పందిళ్లపల్లి ఉన్నత పాఠశాల లో చదువుకునే బాలికలకు 128 మందికి నూతన వస్త్రాల పంపిణీ చేయ టం జరిగింది. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పరిశ. రామమోహనరావు చే ట్రస్ట్ చైర్మన్ ఉరిమెళ్ళ కృష్ణ ప్రసాద్ లక్ష్మి దంపతులు ట్రస్టీలు సింధుజ శ్రీజ విజయ్ కుమార్ ఉమారాణి దంపతులు, గెల్లా .కృష్ణవేణి, గోళ్ళ.మాధవి ,పాఠశాల ఉపా ధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.ఈ నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమానికి సహకరించిన దాతలు పాల.ప్రేమలత ,జిల్లా జడ్జి వరంగల్. ఉరిమెళ్ళ.కృష్ణ ప్రసాద్ లక్ష్మీ దంపతులు ఉరిమెళ్ళ. విజయ్ కుమార్ ఉమారాణి దంపతులు గెల్లా.కృష్ణవేణి, గోళ్ళ.నిరంజన్ మాధవి దంపతులు గుండెపనేని. రాజాజిజయంతి.కోటా చారి సుగుణమ్మ దంపతులు పాల్వాయి మధుమోహన్ పరిశ.కృష్ణ ప్రసాద్ తదితరులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు అభినందించారు.

# ఎర్రగడ్డ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎర్రగడ్డ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నం టాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కేసయ్య నాయక్ మాట్లా డుతూ.. విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించి వాటిని ఆచరించి అంతరించిపోకుండా ముందు తరాలకు అందివ్వాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపమే బతుకమ్మ పండుగ అని, తెలంగాణ బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు.తెలంగాణ ఆచార సంప్రదాయాలకు ప్రతీక, ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక బతుకమ్మ పండుగ అన్నారు. అంతకుముందు విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ఆవరణంలో బతుకమ్మ పాటల మధ్య ఆడి పాడారు. అమ్మాయిల ఆటపాటలతో పాఠశాలలో కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలపై పెరుగుతున్న దాడులు, వేధింపులు అరికట్టాలి...

## -మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏమి లేదు,- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ,

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**




దేశంలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మహిళలపై రోజురోజుకీ దాడులు వేధింపులు పెరిగిపోతున్నాయని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐద్వా మండల మహాసభలో ఆమె మాట్లాడుతూ మహిళా శక్తి తలుచుకుంటే సాధించలేనిది ఏంటో ఏమీ లేదని ఆమె తెలిపారు మహిళలు దేశవ్యాప్తంగా నేడు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారన్నారు. సమాజం మహిళలను చులకన భావన గా చూస్తుందని దీనివలన వ్యవస్థకే ప్రమాదకరమన్నారు. మహిళలు తమ హక్కుల కోసం, న్యాయం కోసం పోరాటం చేయాలన్నారు. మహిళలపై దాడులు, లైంగిక వేధింపులు జరిగిన సమయంలో పాలకుల స్పందిస్తున్నారని ఆ తర్వాత మహిళల రక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి పరిపాలనలోకి వచ్చిన తర్వాత బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలకు భద్రత, గౌరవం లేకుండా పోయిందన్నారు. మణిపూర్ సంఘటనలు దేశానికే తల వంపు అన్నారు. అయినా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆ సంఘటన పట్ల స్పందించకపోవడం బాధాకరమన్నారు. దేశంలో అనేక రాష్ట్రాలలో చిన్నారులను సైతం లైంగిక వేధింపులకు గురిచేస్తూ హత్య చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా చట్టాలను కూడా పాలకులు సమర్థవంతంగా అమలు చేయకపోవడం ఇటువంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులు పెరిగిపోవడం పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళ పాత్ర లేకుండా ఏమి సాధించటం సాధ్యం కాదన్నారు. మహిళ లేకపోతే వ్యవస్థ లేదన్నారు. కానీ అంతటి ప్రాధాన్యత కలిగిన మహిళల పట్ల సమాజంలో అనేక రకాలుగా వేధింపులు, ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు

మహిళా శక్తి తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ అన్నారు. గుజరాత్ రాష్ట్రంలో నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హిందువుల, ముస్లింల మధ్య ఘర్షణలు సృష్టించి అతి దారుణంగా ముస్లిం మహిళలను హత్య చేశారన్నారు. అటువంటి వ్యక్తి నేడు దేశ ప్రధాని కావటం దురదృష్టకరమన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిని పాలకులు చట్టపరంగా కఠిన శిక్షలు విధించకపోవడం వల్ల కొన్ని ప్రాంతాలలో తరచూ వేధింపులు అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయి అన్నారు. కేరళ ప్రభుత్వం మహిళా రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలు అమలు చేస్తుందన్నారు. మహిళా శక్తి పోరాటం చేస్తే విప్లవం తప్పకుండా వస్తుందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయటం వల్లనే ఈరోజు మహిళలు ప్రజాప్రతినిధులుగా పెద్ద సంఖ్యలో ఎన్నికవుతున్నారన్నారు. ఐద్వా రాష్ట్రవ్యాప్తంగా మహిళల హక్కుల కోసం సుదీర్ఘ కాలము నుంచి పోరాటం చేస్తుందన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయ రంగంలోనూ రాణించాలని, అప్పుడే మన హక్కులు మనకు దక్కుతాయన్నారు. మద్యం వలన అనేక కుటుంబాలు వీధిన పడి నిత్యం ఘర్షణ పడుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమల కోసం కూడా మహిళలు పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**మండల అధ్యక్ష కార్యదర్శులుగా కంభం పద్మ లోయ అనిత**

ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శిగా కార్యదర్శిగా లోయ అనిత అధ్యక్షురాలుగా కంభం పద్మ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరితోపాటు మరో 11 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు పయ్యావుల ప్రభావతి వివిధ గ్రామాల నుంచి మహిళల పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## శాంతి నగర్‌లో ఎంబీబీఎస్ ఫలితాల్లో

# సీటు సాధించిన మట్టిలో మాణిఖ్యాలు వీరు !!

### -స్నేహ, స్వరూప,ఉదయ్ కిరణ్







**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 1 :**

వైద్య విద్యను అభ్యసించేందుకు నిర్వహించే నీట్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ లో సీట్లు సాధించిన మేజర్ గ్రామపంచాయతీ పరిధి శాంతినగర్ కు చెందిన విద్యా కుసుమాలు శాంతినగర్ నిరుపేద కుటుంబాలకు చెందిన దళిత స్వప్నాలు కొత్తపల్లి స్వరూప తండ్రి వెంకటేశ్వర్లు తండ్రి మరణించిన కానీ దుఃఖాన్ని దుగమింగుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించింది నీట్ ఎగ్జామ్ లో 565 మార్కులు సాధించి వరంగల్ కాకతీయ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది మరో నిరుపేద కుటుంబానికి చెందిన తేళ్ల పుట్ట ఉదయ్ కిరణ్ తండ్రి రాంబాబు తల్లిదండ్రుల కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు తన తల్లిదండ్రుల ఆశలు నెరవేరుస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించి వరంగల్ ప్రతిమ వైద్య కళాశాలలో సీటు సాధించాడు శాంతినగర్ చెందిన మరో విద్యార్థిని ఖమ్మంపాటి స్నేహ తండ్రి బాలస్వామి. తల్లిదండ్రులు తన పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆశలు నెరవేరుస్తూ పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలలో సీటు సాధించి శాంతి నగరకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ లో సీట్లు సాధించిన విద్యార్థులను శాంతినగర్ పెద్దలు మేధావులు, రాజకీయ నాయకులు యువత అభినందనలు తెలిపారు . వైద్య వృత్తిపై మక్కువతో విద్యపై దృష్టి సారించి అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవడంతో హర్షం వ్యక్తం చేశారు భవిష్యత్తు లో ఉన్నతంగా ఎదిగి ఆదర్శంగా నిలవాలని కోరారు తమ తల్లిదండ్రుల కల నెరవేరుస్తూ పట్టుదలతో కష్టపడి చదివి ఎంబిబిఎస్ లో సీట్లు సాధించారు వైద్య విద్యలో సీట్లు సాధించి శాంతినగర్ భావితరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు.

# ఔదార్యం చాటుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త బీరవల్లి శ్రీనివాసరావు బ్రదర్స్

### - బీరవల్లి సేవలు గ్రామానికే ఆదర్శం
### - కల్లూరు మాజీ యం పీ పీ బీరవల్లి రఘు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 1 :**

మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన తాళ్ళ శేషమ్మ ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే అందులో బాగంగా అదే గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బీరవల్లి శ్రీనివాసరావు కల్లూరు మాజీ యం పీ పీ బీరవల్లి రఘు లు శేషమ్మ దస దిన కర్మ కు రూ,10,000 వేలు వారి కుటుంబ సభ్యులకు మంగళవారం వారి నివాసగృహానికి వెళ్లి అందజేశారు బీరవల్లి బ్రదర్స్ కు శేషమ్మ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తాళ్ల చిన్న రామకోటి బీరవల్లి కృష్ణ బీరవల్లి నరసింహారావు కటుకూరి వెంకటేశ్వర్లు వాడపల్లి లాలు తాళ్ల నారాయణ గూడ జోజి దాసు తాళ్ల భూషణం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కత్తి నెహ్రూ గౌడ్‌కు పలువురు శుభాకాంక్షలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అరవై వసంతాలు పూర్తి చేసుకున్న బహుజన నాయకుడుకత్తి నెహ్రూ గౌడ్ కు పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు. తెలిపారు. రేఖల భాస్కర్ గౌడ్ సీనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘం. బహుజన నాయకులు కూరాకుల నాగభూషణం యాదవ్ మాజీ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్.. ఆర్.జే.సి కృష్ణ ఎస్.బి. ఐ .టి.విద్యాసంస్థల అధినేత. బొమ్మ రాజేశ్వర రావు బొమ్మ విద్యా సంస్థల అధిపతి హాజరయ్యారు. కత్తి నెహ్రూ గౌడ్ నివాసం నందు జరిగిన జన్మదిన వేడుకలు జరిగాయి. నెహ్రూ గౌడ్ పూర్వ విద్యార్థి నాయకుడిగా ఎన్.ఎస్.యు. ఐ ఫౌండర్ లీడర్ గా.. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడిగా అనేక విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్నారు.1996 డీఎస్సీలో జరిగిన అవకతవకలవల్ల పోరాటానికి నాయకత్వం వహించి.468.. ఉపాధ్యాయ వృత్తికి అర్హత గల నిరుద్యోగులకు ఉపాధ్యాయ నియామకాలు ఇప్పించిన ఘనత కత్తి నెహ్రూ గౌడ్ ది .ఈ దేశంలో కులాలుగా విభజించబడ్డ జాతులను మొదటగా తన గౌడ కులము ని చైతన్యం చేసుకొనుటకు .. ఉద్యోగుల సంఘమైన గోపా..జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి పేద గౌడ విద్యార్థులకు ప్రోత్సాహకంగా మెరిట్ స్కాలర్షిప్స్ ఇచ్చి వారినీ విద్య పై వారికి మక్కువ కల్పించి ప్రోత్సహించారు. ఖమ్మం జిల్లానిరుపేద గౌడ విద్యార్థులకు హైదరాబాద్ గౌడ హాస్టల్లో వసతి కల్పించడంలో ప్రముఖ పాత్ర వసించారు .తెలంగాణ గౌడ సంఘం ఏర్పడిన తర్వాత మొదటి అధ్యక్షుడిగాకత్తి నెహ్రూ గౌడ్ నియామకమైన తర్వాత జిల్లాలో వివిధ మండలాలు విస్తృత స్థాయిలో పర్యటనలు చేసి 12 వేల సభ్యత్వాలు చేయించి వారి యోగం క్షేమాల కోసం కంప్యూటరీకరణ చేయించి రాష్ట్రస్థాయిలోనే ఖమ్మం జిల్లా గౌడ సంఘానికి ప్రముఖ స్థానాన్ని కల్పించారు.ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ సహాయ సహకారాలతో గత ప్రభుత్వంలో 29 గుంటల స్థలాన్ని తెలంగాణ గౌడ సంఘం పేరుపై ప్రభుత్వం కేటాయించడం జరిగింది.తాను పుట్టిన గౌడ కులం తో పాటు తోటి కులాలను కలుపుకొని బుద్ధుడు చెప్పిన మార్గంలో బహుజనుల ఐక్యత కోసం ప్రముఖ బీసీ నాయకులు అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి ఖమ్మం జిల్లా చరిత్రలో బీసీ నాయకులు ఎమ్మెల్యేలుగా పోటీ చేసే స్థితికి బహుజన ఐక్య ఫ్రంట్ కృషి చేసింది.బీసీ లోని అన్ని కుల సంఘాలలో పేద విద్యార్థుల కోసం వారి వారి కుల సంఘాల ఆధ్వర్యంలో హాస్టల్లు నిర్మాణం చేయించడం జరిగింది. ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఆర్థికంగా వెనుకబాటు తనం ఉన్న అందరితో స్నేహభావంతో ఐక్య పోరాటాలు చేయడం జరిగింది. వీటి ఫలితంగా రాష్ట్రంలోని గౌడ సంఘం బీసీ సంఘాలలో "కత్తి"కి ప్రత్యేక స్థానం ఏర్పడింది.కూరాకుల నాగభూషణం యాదవ్ మాట్లాడుతూ కత్తి నెహ్రూ గౌడ్ బహుజనుల ఐక్యత కోసం నిరంతరం మాకు వినూతన సలహాలిస్తూ బీసీల నాయకత్వాన్ని ఖమ్మం జిల్లాలో బలోపేతం చేశారు.ఆర్.జే. సి కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బహుజన సంఘాల నాయకుల ఐక్యత కోసం బహుజన ప్రజల చైతన్యం కోసం అహర్నిశలు శ్రమించారు. ఖమ్మం జిల్లాలో మొదటిసారిగా పూలే విగ్రహ స్థాపన కోసం విశేష కృషి చేశారు. పూలేని పెరియార్ ని ఖమ్మం ప్రజలకి పరిచయం చేశారన్నారు బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూ, బహుజనుల నాయకత్వం బలపడుట కోసం నెహ్రూ చొరవ తీసుకోవాలని అన్నారు .తెలంగాణ అడ్వకేట్స్ చైర్మన్ బిచ్చల తిరుమల రావుగౌడ్ మాట్లాడుతూ కత్తి.నెహ్రూ గౌడ్ కుంబ చరిత్ర త్యాగాలమయం.. అని కొనియాడారు. సుంకర శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కత్తి నెహ్రు బహుజనుల చైతన్యం కోసం వారి నాయకత్వం బలపడడానికి గత 25 సంవత్సరాల నుండి అనేక శ్రమలకు ఓర్చి చేసిన కృషి నేడు ఒక బహుజన నాయకుడి జన్మదిన కార్యక్రమం గొప్పగా జరగడానికి ప్రేరణ కలిగింది.ఈ సందర్భంగా నెహ్రూ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కమర్తపు మురళి పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, కత్తి నెహ్రూ గౌడ్ అన్న మంచి సామాజిక స్పృహ గల నాయకుడు. వారి భావి జీవితం కూడా బహుజనుల హక్కుల కోసం పోరాడాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ మాట్లాడుతూ నా తమ్ముడు కత్తి నెహ్రూ గౌడ్ క్రమశిక్షణ తో జిల్లా రాష్ట్ర కేంద్ర నాయకుల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు అని ఆశీర్వదించారు.సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ,విద్యార్థి దశ నుండే సామాజిక స్పృహ కలిగిన నాయకత్వ లక్షణాలు ఉన్నాయని అవి నేడు నిరూపమయ్యాయని అన్నారు.సి.పి.ఎంనాయకులు విక్రమ్ ,సీనియర్ నాయకులు నరసయ్య సతీమణి మల్లిక. బోడపట్ల సుదర్శన్ కల్లు గీతా కార్మిక సంఘ అధ్యక్షులు. పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు ఎమ్మెల్సీ పూల రవీందర్ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వరరావు టి.పి.టి.ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మనోహర్ రాజుగారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగిరెడ్డిజిల్లా ప్రధాన కార్యదర్శి విజయ కుమార్ జిల్లా మాజీ యు.టి. ఎఫ్ అధ్యక్షులు. గడ్డం రాజశేఖర్ గౌడ్ ,షౌకత్ అలి ప్రముఖ ఖమ్మం నగర డాక్టర్లు. బోలికొండ శ్రీదేవి శ్రీనివాసరావు గౌడ్, శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత జీ.వి, ప్రముఖ చెస్ట్ స్పెషలిస్ట్ గోపగాని సురేందర్ గౌడ్ శ్రీధర్ గౌడ్ ప్రముఖ ఐ స్పెషలిస్ట్ మీనాక్షి హాస్పిటల్స్, ప్రముఖ జనరల్ ఫిజీషియన్ రాంప్రసాద్ గౌడ్ , ప్రముఖ ఈ .ఎన్.టి డాక్టర్ ప్రవీణ్ గౌడ్ చిత్తలూరి రవికుమార్ వారి కుటుంబం. గౌడ సంఘం సీనియర్ నాయకులు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ చిత్తలూరి నర్సయ్య గౌడ్ రామకృష్ణ పోతగాని కృష్ణారావు గౌడ్, బోలగాని శ్రీనివాస్ గౌడ్ అమర గాని వెంకన్న గౌడ్ జిల్లా గోపా అధ్యక్షులు శ్రీ గుడిద శ్రీనివాస్ రావు గౌడ్ నగర అధ్యక్షులు గునుగుండ్ల శ్రీనివాస్ గౌడ్ నూతనంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా సురేష్ నియమించనైనది. నిర్మల, కత్తి చంద్రశేఖర్ గౌడ్. కత్తి జయప్రద.ఉమామహేశ్వరరావు గౌడ్,ఉత్సవాయి విజయ మంగారావు గౌడ్,. కత్తి వాణి శరత్ చంద్ర గౌడ్, గండు యాదగిరి గౌడ్ , ప్రధాని వెంకన్న గౌడ్పాల్గొన్నారు.ఈ కార్యక్రమ నిర్వాహకులు. తెలంగాణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మార్గం లింగయ్య గౌడ్ శ్యామ్ తమ్ముడు సతీష్ సోమరాజు పెరుగు వెంకటరమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ పాలనలో మహిళలపై పెరిగిన అణచివేతలు

## –మనుధర్మం పేరుతో మృగాలుగా మార్చుతున్నారు







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్1)బీజేపీ పాలనలో మహిళలపై అఘాయిత్యాలు అణచివేత ధ్రోరణి విపరీతంగా పెరిగిందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాచర్ల భారతి విమర్శించారు. మంగళవారం కారేపల్లి మండల ఐద్వా మహాసభ మాణిక్యారంలో సూరబార ధనమ్మ అధ్యక్షతన జరిగింది. ఈసభలో మాచర్ల భారతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తాచాటుతున్న పాలకులు మాత్రం తమ పురుషాధిక్యతను ప్రదర్శిస్తూ అనేక రూపాలలో వివక్షతచూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ దాని మిత్రపక్షాల పాలిత రాష్ట్రాల్కైన గుజరాత్,మణిపూర్, ఉత్తరప్రదేశ్‌లో మానవ హక్కులు మంటకలిశాయన్నారు. ప్రభుత్వంను విమర్శించిన వారిపై బుల్డోజర్లను ప్రయోగిస్తూ రక్షసపాలనను సాగిస్తున్నారన్నారు. మహిళలు వంటింటికే పరిమితంకావాలనే మనుధర్మశాస్త్రాన్ని బీజేపీ గట్టిగా సమర్ధిస్తుందన్నారు. మనుధర్మశాస్త్రం పేరుతో మృగాలుగా మారి బడుగు, బలహీన వర్గాలు, ముస్లింలు, మహిళలపై దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.2500 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళ స్వయంసహాయక సంఘాల మహిళలకు ఒకొక్కరికి రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు అందించి మహిళా సాధికారితకు పాటుపడాలని కోరారు. మహిళలు చ్కెతన్యవంతం అవ్వటం తోనే హక్కులు సాధించుకోగల్గుతారన్నారు. అంతకు ముందు మాణిక్యారంలో మహిళలు ప్రదర్శన నిర్వహించి ఐద్వా జెండాను ఎగరవేశారు. బతుకమ్మ ను పేర్చి పాటలు పాడారు. అమరుల్కైన మల్లుస్వరాజ్యం, సీతారాం ఏచూరి,కొండపల్లి దుర్గాదేవి, చాకలి ఐలమ్మల చిత్రపటాల ఎదుట నివాళ్లు ఆర్పించారు. ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాళ్లు తాళ్లపల్లి విజయ, కొండబోయిన ఉమావతి, మండల నాయకురాళ్లు కరపటి సీతమ్మ, పాయం వరలక్ష్మి, కేసగాని నీలిమ, పాసిన్ని పద్మ, తల్లా మల్లమ్మ, సునిత, రమాదేవి, రాంబాబియ స్వరూపరాణి, కౌలస్య, రమ్య, అరుణ తదితరులు పాల్గన్నారు.

# ఆశ్రమ గిరిజన పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు..

## –విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నిలిచిన బతుకమ్మ పండుగ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్1) మండలంలోని రేలకాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థినీలతో బతుకమ్మల పండుగ వాతావరణంలో విద్యార్థిని విద్యార్థులకు కేరింతల మధ్య జరిగింది.ఆశ్రమ పాఠశాల బతుకమ్మ సంబరాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సిబ్బంది పాల్గొన్నారు..విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించి వారి,ఆరోగ్య పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపించి వారు విద్యార్థులపట్ల వారి సంక్షేమం పట్ల,పెద్దపేట వెస్తుందని దానిని అందరు సద్విని యోగం చేసుకోవాలని. విదాఖల తల్లి దండ్రలు విద్యార్థులఎ ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకొని పాఠశాల జరిగే దినాలలో విద్యార్థులను పేరెంట్స్ పిల్లలను ఆదివారాలల్లోనే కాలుసుకోనేదుకు అనుమతిస్తామని మిగిలిన దినాలలో అనుమతించమని ఆయన తెలిపారు. విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయక పండుగైన బతుకమ్మను పూలతో అలకరించి ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయి సిబ్బంది,తల్లిదండ్రలు, హెచ్ఎం రాములు ఎం శ్రీనివాసరావు డి భిక్ష సిహెచ్ శ్రీనివాస్ చక్రంబివెంకటేష్ వెన్నెల బి వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆక్రమిత స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ తిరుమలాయపాలెం మండల పరిధిలోని సర్వేనెంబర్ 254 లో( 9.01 ) తొమ్మిది ఎకరాల ఒక కుంట భూమిలో రెవెన్యూ శాఖ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు మండల పరిధిలోని ప్రభుత్వ భూములు ఇప్పటికే చాలా వరకు అన్యాక్రాంతమైనాయి కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో ప్రభుత్వ భూములు సైతం రిజిస్ట్రేషన్ చేసుకున్న ఘటనలు వెలుగు చూశాయి దీంతో మండల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములు అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ పీవీ రామకృష్ణ మాట్లాడుతూ చెరువులు ప్రభుత్వం ఎక్కడైనా ఆక్రమిస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని క్రమంలో పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## ఉషోదయలో పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రమైన ఏనుకూరులోని ఉషోదయ పాఠశాలలో దసరా సెలవులు పురస్కరించుకొని పాఠశాలకు చివరిరోజైనా బుధవారం బతుకమ్మ ముందస్తు సంబరాలను ఘనంగా నిర్వహించారు. బాలికలంతా తల్లిదండ్రులతో కలిసి ఇంటి వద్ద నుండి బతుకమ్మలను తయారు చేసుకుని పాఠశాలకు వద్దకు వచ్చారు. పాఠశాలలో బాల బాలికలంతా ఉపాధ్యాయులతో కలిసి సంబరాలు నిర్వహించారు. తొలుత అందరూ కలిసి గౌరీ దేవికి పూజ నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ కోలాట నృత్యాలతో ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సమీపంలోని సాగర్ కాలవ వద్దకు వెళ్లి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావణి కిరణ్ ఉపాధ్యాయులు నరసింహారావు, శారద, దుర్గ,ఐశ్వర్య, తేజు, మణి, రాము తదితరులు పాల్గొన్నారు.

## రాజులపాటి రత్నం (60) మృతి బాధాకరం

– గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర



కల్లూరు సూర్య న్యూస్ అక్టోబర్ 1 : మండల పరిధి తాళ్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజులపాటి రత్నం ఇటీవల వ్యవసాయ పనులు నిమిత్తంలో బాగంగా పొలం లోకి వెళుతున్న క్రమములో పాము కాటుకు గురి అయిన రత్నం మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు రత్నం కు భార్య పుల్లమ్మ, 1 కుమారుడు,3 కుమార్తెలు ఉన్నారు విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శేషగిరిరావు రత్నం నివాస గృహం తాళ్ళూరు వెళ్ళి ఆయన భౌతిక కాయాన్ని సందర్భించి నివాళు లర్పించారు.అందులో బాగంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ మాజీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాద్ రాజులపాటి రామకృష్ణ తోటకూర అభిమానులు తాళ్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొన్నారు

# మహాత్మ.....ఓ మహర్షీ...

– ఇలాంటి ఓ వ్యక్తి భూమ్మీద తిరిగారంటే ఈ తరం నమ్ముతుందా?

– నేడు గాంధీజీ జయంతి సందర్భంగా ఒక ప్రత్యేక కథనం




మధిర, సూర్య మేజర్ న్యూస్: భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీ జీవితాన్ని విడదీసి చూడలేం. ఈ ప్రపంచానికి సత్యాగ్రహం, అహింసా అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసిన మహానుభావుడు ఆయన. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుడాయన. చేత కర్ర బట్టి ఆంగ్లేయులను తరిమికొట్టిన ధీశాలి. భరత మాత తలరాతను మార్చిన విధాత మన గాంధీ. గాంధీ జయంతి సందర్భంగా ఆయన జీవితం, గాంధీయిజం గురించి ప్రత్యేక కథనం..ఇరవయ్యో శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో ముందు వరసలో నిలిచే మహానుభావుడు గాంధీజీ. ఈ ప్రపంచానికి సత్యాగ్రహం, అహింస అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసిన మహాత్ముడాయన. ఆ అస్త్రాలను వాడటానికి కూడా ఎంతో ధైర్యం కావాలని నిరూపించారు. చేత కర్రబట్టి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి.. వారిని తరిమి కొట్టినా, నూలు వడికినా, మురికివాడలు శుభ్రం చేసినా.. అదే ఒడుపూ, అంతే శ్రద్ధ. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు గాంధీజీ. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీ జీవితాన్ని విడదీసి చూడలేం. "ఇలాంటి ఓ వ్యక్తి ఈ భూప్రపంచం మీద రక్తమాంసాలు గల శరీరంతో మనుగడ సాగించారంటే ముందు తరాల వారు నమ్మలేకపోవచ్చు.." మహాత్మా గాంధీని ఉద్దేశించి ప్రఖ్యాత వైజ్ఞానిక శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ అన్న మాటలివి. గాంధీజీ జీవితం గురించి చదివినవారికి, గాంధీయిజాన్ని అర్థం చేసుకున్న వారికి ఈ మాటలు అతిశయోక్తిగా అనిపించవు. సత్యం, అహింస అనే ఆయధాలతో ప్రపంచానికి కొత్త దారి చూపిన మహాత్ముడాయన. అందుకే ఆ మహానుభావుడు మనకు 'జాతిపిత' అయ్యారు. ప్రపంచ దేశాలకు గాంధీయిజం ఇప్పుడొక పాఠమైంది. భరత మాత తల రాతను మార్చిన విధాత గాంధీ.. తరతరాల యమ యాతన తీర్చిన వరదాత గాంధీ..' అన్నారు ప్రముఖ సినీ రచయిత సిరివెన్నెల గాంధీజీ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. నేడు గాంధీజీ జయంతి సందర్భంగా సూర్య పత్రిక పాఠకులకు శుభాకాంక్షలు.

# డీఎస్సీలో ఎంపికైన గ్రామీణ మట్టిలో మాణిక్యాలు వీరే

– చిన్నకోరుకొండి గ్రామం నుంచి డీఎస్సీలో ఐదుగురు ఎంపిక

– ఒకే కుటుంబంలో భార్యాభర్తలకు స్థానం, – హర్షం వ్యక్తం చేస్తున్న చిన్నకోరుకొండి గ్రామ ప్రజలు



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 1 : డీఎస్సీ 2024 లో కల్లూరు మండలంలో గ్రామీణ ప్రాంతమైన చిన్నకోరుకొండి నుంచి ఐదుగురు అభ్యర్థులు ఎంపికై తమ ప్రతిభను చాటారు దీంతో చిన్న కోరుకొరుకొండి గ్రామంలో ఆనందోత్సవాలు వెల్లి విడిచాయి రెడ్డి మాధురి ఎస్జీటీ విభాగంలో మొదటి ర్యాంకు రెడ్డి గోపి ఎస్జీటీ లో ఆరవ ర్యాంకు మూలగుండ్ల శివకృష్ణ 26వ ర్యాంకు నామ గోపి ఎస్జీటి విభాగంలో 66వ ర్యాంకు మూలగుండ్ల రాజ్యలక్ష్మి 96వ ర్యాంకు సాధించారు గ్రామీణ ప్రాంతానికి చెందిన వీరంతా గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగాలనే లక్ష్యంతో గత ఏడాదిగా ప్రణాళి బద్ధంగావిద్యను అభ్యసించి విజయం సాధించారు తల్లిదండ్రుల కుటుంబ సభ్యుల సహకారంతో ప్రభుత్వ కొలవు ను సాధించారు

**ఒకే కుటుంబానికి చెందిన భార్య భర్తలు :–**

మండల పరిధిలోని చిన్నకోరుకోండి గ్రామానికి చెందిన భార్యాభర్తలైన రెడ్డి మాధురి మూలగుండ్ల శివకృష్ణ ఎస్జీటి లో ఒకటి 26వ ర్యాంకు సాధించి ఎస్జీటి పోస్ట్ కు ఎంపికైనారు ఇదే కుటుంబం నుంచి శివకృష్ణ తండ్రి ఆదినారాయణ ప్రభుత్వ ఉపాధ్యాయులు గా మధిర మండలం రామచంద్రపురం గ్రామంలో ఎస్జీ టి ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తుండగా బావ నాగమల్లేశ్వరరావు అక్క అనూష అన్నయ్య నాగేశ్వరరావు లు కూడా ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు ఇలా తాజాగా శివకృష్ణ మాదిరి లతో కలిపి ఆరుగురు ఉపాధ్యాయులుగా గ్రామంలో రాణిస్తున్నారు ఇప్పటికే వీరిద్దరిలో గ్రామ పంచాయతీ కార్యదర్శిగా శివకృష్ణ విధులు నిర్వర్తిస్తుండగా మాధురి అశ్వరావుపేట మండలంలో పోస్టల్ శాఖ బీపీఎంగా విధులు నిర్వహిస్తున్నారు

**కల్లూరులో మరో ఇద్దరు :**

కల్లూరు పట్టణంలో కూడా వలసాల ఉమా కూడా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలుగా జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు ముప్పిడి నవ్య శ్రీ ఎస్జీటీ గా ఎంపికైనది బయ శ్యామల 111 ర్యాంకు సాధించారు వీరి గ్రామ ప్రజలే కాకుండా మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆంజనేయ స్వామి మందిరం లో హనుమాన్ చాలీసా పారాయణం





వైరాసూర్యమేజర్ న్యూస్:: వైరాలో ని అలుగుల దగ్గర వున్న శ్రీ ఆంజనేయ స్వామి మందిరం లో హనుమాన్‌భక్తులు మంగళవారం నాడు హనుమాన్ చాలీసాపారాయణం నిర్వహించారు. భక్తుల గోత్ర నామ లతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పులిహోర తీర్థ ప్రసాదా లు అందించారు. హనుమాన్ భక్తులు మిట్టపల్లి మహాలక్ష్మి రంగా వాసవి రాయల రోజా వనమా నిర్మల రంగా ఝాన్సీ మాదినేని సునీత తదితరుల పూజలు నిర్వహించారు.

# ఇల్లందులో మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు విజయవంతం



సహకరించిన నేతలకు కృతజ్ఞతలు తెలిపిన స్వరూప



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అల్లలంబ పిలుపుమేరకు సెప్టెంబర్ 15 నుండి చేపట్టినటువంటి మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు ఇల్లందు ఏరియాలో విజయవంతం అయ్యాయని పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లె స్వరూప తెలిపారు.మన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీత రావు ఆదేశాల మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న సూచనలతో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్ సహాయ సహకారాలతో పట్టణంలోని 24 వార్డులో మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు సెప్టెంబర్15వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఆమె అన్నారు. 15 రోజులపాటు నిర్వహించిన సభ్యత్వాల సేకరణకు సహకరించిన శాసనసభ్యులు కోరం కనకయ్యకు, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ కు నా తోటి మహిళా కాంగ్రెస్ నాయకులకు, పట్టణ మహిళలకు, 24 వార్డులోని ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతిపరులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# కోలిండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్‌గా రామకృష్ణ

## పబ్లిక్ సెక్టర్‌కి సెలెక్ట్ అయిన పవన్, మన్వితలు

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘన సన్మానం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** కోలిండియా బాడీ బిల్డింగ్ విభాగంలో ఎంఆర్ కోల్ ఇండియాగా 75 కేజీస్ కేటగిరీలో గోల్డ్, ఓవర్ ఛాంపియన్షిప్‌లో ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్‌గా ఎం.రామకృష్ణ, పబ్లిక్ సెక్టర్‌కి పి.పవన్, మన్వితలను సెలెక్ట్ అయ్యారు. ఈ మేరకు మంగళవారం ప్రకాశం స్టేడియంలో ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో జనరల్ కెప్టెన్ నాగామోహన్ సమక్షంలో ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సింగరేణికి మణిహారం ఇలాంటి అత్యుత్తమైనా క్రీడాకారులు ఉండడం సంతోషకరమని, కోల్ ఇండియా పబ్లిక్ సెక్టార్ సెలెక్ట్ అయిన వారిని, అభినందిస్తూ సింగరేణి యాజమాన్యం కూడా క్రీడాకారులను ప్రోత్సహించినట్లయితే, మరిన్ని మెడల్స్ తీసుకొని వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కొత్తగూడెం ఏరియాకి ప్రతి సంవత్సరం మెడల్స్ తీసుకొస్తున్న క్రీడాకారులు ఐఎన్‌టియుసి ప్రోత్సాహం అందిస్తుందని, క్రీడాకారులకు సంబంధించిన వివిధ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ కెప్టెన్ నాగమోహన్, భీముడు, అనంతరామయ్య, యాకుబుద్దీన్, బాలు, సత్తార్‌భాష, సంగారావు, రాజశేఖర్, కే.శ్రీనివాస్ రెడ్డి, గౌస్, కేఎల్.రెడ్డి, కాజా, పిట్ట శీను, వి.అర్జున్, కాజాపాషా, గోవర్ధన్, లక్ష్మణ్, రాంబాబు, భాను కమల్, అమీర్ ఖాన్, రైమాన్, మల్లికార్జున్, టీవీ 9 సత్యనారాయణ, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



వేడుకలను ప్రారంభించిన కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు, స్కూల్ టీచర్స్ తో ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను కౌన్సిలర్ మాచర్ల ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ యొక్క అతి పెద్ద పండుగ యొక్క బతుకమ్మను పూలతో పేర్చి నృత్యాలతో పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలను జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కాసింపాషా, చందన్, కౌసల్య, ఓబి పుష్ప, విద్యార్థులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిసి వావ్ ఈ శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు



మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో "వేస్ట్ టు ఆర్ట్ క్రియేషన్"

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** గత నెల 17 నుండి గాంధీ జయంతి వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవ – 2024" కార్యక్రమాన్ని పురస్కరించుకొని "వేస్ట్ టు ఆర్ట్ క్రియేషన్" ప్రోగ్రాం కొత్తగూడెం మున్సిపాలిటీ మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా "వేస్ట్ టు ఆర్ట్ క్రియేషన్" ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులకు కొత్తగూడెం మున్సిపాలిటీ నుంచి బహుమతులు అందించారు. అనంతరం ఐటిసి వావ్ ఈ శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అఫ్జల్ ఉన్నిసా బేగం, మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు అశోక్ చౌహాన్, వీరభద్రాచారి, ఐటీసీ – వావ్ ఈ శ్రీ ఫౌండేషన్ ప్రతినిధి పి.రవి, స్కూల్ టీచర్స్, విద్యార్థులు, పాల్గొన్నారు.



# రోల్ -పే పోటీలలో జిహెచ్ఎస్ విద్యార్థులకు ద్వితీయ స్థానం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ విద్యాశాఖ ఎస్ పిడి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30న జిల్లాస్థాయి రోల్–పే పోటీలలో టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాలో ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు. శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. పాఠశాలకు చెందిన ఎం. తేజశ్రీ, సిహెచ్ .నిహారిక, బి .వెన్నెల, ఎండి .నజీబా, బి నందిని పోటీలలో విద్యార్థులు గెలుపొందినట్లు తెలిపారు. వీరికి గైడ్ గాఎం.రవీందర్, సిహెచ్ పద్మావతి వ్యవహరించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించినట్లు తెలిపారు.

# బడిలో బతుకమ్మ వేడుకలు



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత కాంప్లెక్సు పరిధిలోని పలు పాఠశాలల్లో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పాఠశాలలో కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ప్రారంభించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణా సాంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని, రకరకాలపూలను ఒక్కటిగా పేర్చి బతుకమ్మ ఆడటం సమైక్యతకు చిహ్నమని అన్నారు. ఈ సాంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశ్యంతోనే పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను నిర్వహించామని అన్నారు. అనంతరం బతుకమ్మలను పేర్చిన విద్యార్థినిలకు బహుమతులను ప్రకటించి అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల పాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ పేకాట రాయుళ్లు..

## అక్రమంగా గుట్కాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు, నిషేధిత గుట్కాలను విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన సంఘటన మంగళవారం మండలంలో జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పెంట్లం గ్రామంలో కొందరు పేకాట ఆడుతున్నారని విశ్వ సమాచారం మేరకు స్థావరంపై ఎస్సై సిబ్బందితో కలిసి దాడి చేశారు. పోలూరు కోటేశ్వరావు, గౌర వెంకటకృష్ణ, నర్సింగ్ సుధాకర్ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ 2300 లను, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని ముగ్గురు పై కేసు నమోదు చేశారు. అన్నపురెడ్డిపల్లి మండల పరిసరాల్లో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన దోసపాటి మురళీకృష్ణ నిషేధిత గుట్కా ప్యాకెట్లను కిరాణా, పాన్ షాపుల్లో అమ్ముతుండగా అదుపులోకి తీసుకొన్నారు. అతని వద్ద నుండి సుమారు రూ 4000ల నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు జాన్ పాషా, సురేష్, ఉన్నారు.

# నూతన తహసిల్దార్‌గా అద్దంకి నరేష్ బాధ్యతలు స్వీకరణ



**పినపాక. సూర్య (మేజర్ న్యూస్)-** పినపాక నూతన తాసిల్దార్ గా అద్దంకి నరేష్ మంగళవారం నూతన బాధ్యతలు చేపట్టారు. నరేష్ భద్రాచలం ఐటిడిఏ ఏపీవోగా విధులు నిర్వహిస్తూ పినపాక తహసిల్దారుగా డిటి సమ్మయ్య నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తోట సూర్యనారాయణ సస్పెండ్ కు గురైయ్యారు. మండలంలో స్థానిక స్థితిగతులపై కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### పాఠశాల హెచ్ఎం కే స్వరూప భవాని

### మొఘరాళ్లగుప్ప పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**ములకపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చి అనుసరిస్తున్న సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలబడుతుందని తీరక పువ్వులతో బతుకమ్మ సజ్జలతో ఎంతో కన్నుల పండుగగా జరుపుకుంటున్న బతుకమ్మ సంబరాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పరిధిలోని మొఘరాళ్ళ గుప్ప మండల పరిషత్ పాఠశాలలో ముందస్తు వేడుకలు నిర్వహించినట్టు ఆ పాఠశాల హెచ్ఎం స్వరూప భవాని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీరక్క పువ్వులను తీసుకువచ్చి చూడ చక్కని అందంగా పేర్చి బతుకమ్మను స్మరిస్తూ చిన్నారులు చేసిన పాటలు నృత్య రూపకాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు విచిత్ర వేషధారణతో హాజరై బతుకమ్మ సంబరాలు విజయవంతం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పేదల బతుకులు మార్చే ప్రశ్నించే తత్వంగా ఎదిగిన బతుకమ్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు బతుకమ్మ సంబరాల్లో పేర్కొన్న పాల్గొనడం పండుగ వాతావరణం పాఠశాలలో కల్పించడం బతుకమ్మ సంబరానికి వన్నెతెచ్చిందన్నారు.

# రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో స్వచ్ఛత హై సేవ కార్యక్రమం




**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత హై సేవ కార్యక్రమాన్ని స్థానిక కొత్తగూడెంలోని రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా కళాశాల ఆవరణంలోని పరిసరాలను పరిశుభ్రపరచడం అలాగే, ఆవరణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరికరాలను పరిశుభ్రముగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ ప్రోగ్రాం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, డెంగ్యూ మలేరియా వంటి పరిరక్షించుకోవచ్చని తెలిపారు. నీటి కాలుష్యాన్ని కూడా నియంత్రించవచ్చని ఈ సందర్భంగా చెప్పారు. పరిసరాలు పరిసరపరంగా ఉంటే వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ మధు, తెలియజేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం విద్యార్థులు చేత స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనజ, ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ జి మధు, ఎన్సిసి క్యాడేట్స్ అలాగే అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇల్లందు మాంటిస్సోరి స్కూల్లో మిన్నంటిన బతుకమ్మ సంబరాలు





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందులోని ప్రముఖ విద్యా సంస్థ మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆ పాఠశాల యాజమాన్యం మంగళవారం చిన్నారి బాలికల నుండి పెద్దవాళ్ల వరకు "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో " అంటూ డిజె సౌండ్ లో ప్రోత్సహిస్తూ ఆడిస్తూ మిన్నంటిన బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను అనుబంధాలనుగుర్తుచేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజులపాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని అనాది నుండి మన పూర్వీకులు పేర్కొంటూ ప్రతి ఇంట్లో అంగరంగ వైభవంగా మహిళలు ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి పాఠశాల హెడ్మాస్టర్ బిజ్జు, ఇన్చార్జి జీనా మేడం, మాంటిసోరి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ సుధాకర్, అధ్యాపకులు ఉపాధ్యాయులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# పోకల శ్రీను మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** పోకల శ్రీను అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నర్సయ్య అన్నారు. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోకల శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆయన భౌతిక ఖాయానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అరవై సంవత్సరాలుగా పోకల శ్రీనివాస్ కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కష్టకాలంలో సైతం కాంగ్రెస్ పార్టీని విడవకుండా పార్టీకి వెన్నుదన్నుగా చివరి క్షణం వరకకూ యువతకు ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశకుడిగా, ఎనలేని సేవలు అందించారన్నారు. వారు భౌతికంగా మనకు దూరమైనప్పటికీ,వారి సేవలను కాంగ్రెస్ పార్టీ మరచిపోదని, ఎన్నటికీ వారి కుటుంబానికి తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు. ఎం.డి అతహర్, తులం ముత్తోలింగం, గుంతోజు సదానంద చారి, వాసం శ్రీకాంత్, పడిగ సమ్మయ్య, కరకపల్లి సుధాకర్, నులకతాటి శ్రీను బుర్ర వెంకన్న, నరేడ్ల వెంకన్న, తాళ్లపల్లి వెంకన్న భాస్కర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ రైతులకు మేలు..

### ప్రభుత్వం మద్దతు ధర పెంచడంతో రైతులు హర్షం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** కాలానికి అనుగుణంగా పామాయిల్ పంటలను సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం మేలు చేసింది. ప్రభుత్వం పామాయిల్ పంటకు టన్నుకు మద్దతు ధర పెంచడంతో మంగళవారం మండల కేంద్రంలో పామాయిల్ సాగు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దయవల్ల పామాయిల్ గెలలు టన్నుకు రూ14392 లు ఉండగా కనీస మద్దతు ధర రూ17043 రేటు పెంచడం జరిగింది. రైతులకు లబ్ది చేకూర్చిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, పామాయిల్ రైతు అసోసియేషన్ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ కి రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వనమా గాంధీ, జంగాల శ్రీనివాసరావు, కంచర్ల నాగేశ్వరరావు పసుమర్తి ప్రభాకర్ రావు, బత్తిన శ్రీను, దాసుల శంకరాచారి, సున్నం సమ్ములు, బుక్యా చెన్నారావు, కల్లోజి కృష్ణయ్య నరసింహ బలగాని పుల్లయ్య మారేశ్వర్ రావు, మెచ్చు రాములు, లాకావత్ రాజు, నాగళ్ళ బ్రహ్మం, తిరునాహరి రంగారావు, చిట్లూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల రాజశేఖర్‌ను సన్మానించిన జిల్లా కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) –** మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తన ప్రసంగంలో ప్రతిరోజు మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణలో ఎంతోబాధ్యతగా పనిచేస్తున్న మొక్కల రాజశేఖర్‌ని అభినందించారు. ఈ సందర్భంగా మంగళవారి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కలెక్టరేట్‌లో మొక్కల రాజశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీస్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇన్చార్జి సిపిఓ కే.సంజీవరావు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి, కార్యదర్శి సామాజిక సేవకులు లగడపాటి రమేష్‌చంద్ పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరైన ఏఈఓలు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వే క్లస్టర్ మొత్తం ఒక ఏఈఓ చేయటం కష్టతరమైనదని మండల ఏఈఓలు పేర్కొన్నారు. డిసిఎస్ సర్వే కొరకు గ్రామ స్థాయిలో సహాయకులు నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు కి సమస్యలు విన్నవించినా ఇంకా పరిష్కారం చూపకుండా ఏఈఓలపై డి సి ఎస్ సర్వే కొరకు ఒత్తిడి చేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గత 3 రోజులుగా తాము విధులకు అటెండ్ అయిన సరే ఆబ్సెంట్ వేయడము జరుగుతుందన్నారు. దీనికీ నిరసనగా మంగళవారం జిల్లా లోని వ్యవసాయ విస్తరణ అధికారులు నల్ల బ్యాడ్జి లు ధరించి విధులకు హాజరవడం జరిగిందని తెలిపారు.

## పిహెచ్సి లో సాధారణ కాన్పులో బిడ్డకు జన్మనిచ్చిన ఆశా కార్యకర్త



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి కె ప్రియాంక పర్యవేక్షణలో మంగళవారం ఆశా కార్యకర్తకు సాధారణ కాన్పు జరిగి బిడ్డకు జన్మనిచ్చింది. వైద్యాధికారి మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి గ్రామంలో ఆశా కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న బి నాగేశ్వరి రెండో కాన్పు కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరింది. వైద్య సిబ్బంది సాధారణ కాన్పు చేయడంతో ఆమె ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా సాధారణ కాన్పులు చేస్తున్నామని, వైద్య సిబ్బంది వైద్యశాలలో 24 గంటలు అందుబాటులో ఉంటున్నారన్నారు. భయభ్రాంతులకు అపోహలకు గురై గర్భిణీ స్త్రీల కుటుంబీకులు ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎస్టార్ రాణి, రత్తమ్మ, ప్రేమలత తదితరులు ఉన్నారు.

## విజయవంతంగా అఖిల భారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### అధ్యక్షురాలు ఏసుమణి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలాంబ ఆదేశాల మేరకు మండలంలో మహిళా కాంగ్రెస్ సభ్యత నమోదు విజయవంతం గా నిర్వహించామని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సొంగా ఏసు మణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రకటనలో తెలియజేస్తూ జిల్లా మహిళా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, సునీత రావుల సూచన మేరకు మండలంలో చేయాల్సిన సభ్యత్వ నమోదు కంటే అధికంగా చేసి మండల మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అన్ని విధాల సహకరించిన స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు మండల కాంగ్రెస్ నాయకులు చిన్న శెట్టి యుగంధరకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ దిశలోనే సభ్యతుకు సహకరించిన మండల కమిటీ సభ్యులు రాజ్యలక్ష్మి రమణ నాగమణి లక్ష్మి తదితర మహిళా సోదరిమణులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఎల్ఓలతో సమావేశం నిర్వహించిన తహశీల్దార్



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్ మండల వ్యాప్తంగా ఉన్న పోలింగ్ బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్వోలు డోర్ టు డోర్ సర్వే 100 శాతం పూర్తి చేయాలని, 18 సంవత్సరాల నిండిన యువత యువకులకు ఓటు హక్కు కల్పించాలి, ఓటర్ లిస్టులో తప్పులు, సవరణలు, మరణాలు ఏమైనా ఉంటే దరఖాస్తు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చిన బ్యాగ్- కిట్లను బిఎల్ఓ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుడిసి శ్రీనివాసరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు..

## ఇల్లందులపాడు ఎస్.ఎన్ పురం మధ్య హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి : ఏ.జె రమేష్







**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మున్సిపల్ పరిధిలోని ఇల్లందుల పహాడ్ సత్యనారాయణపురం మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని, బుగ్గ వాగు ప్రాంతం పొడవునా కరకట్ట నిర్మించాలని స్థానిక సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర శాఖ సభ్యులు ఏ జే రమేష్ అన్నారు. సత్యనారాయణ పురం, ఇల్లందుల పహాడ్ సిపిఎం పార్టీ శాఖల మహాసభలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎంపార్టీ శ్రేణులు అఖిలభారత కార్యదర్శి స్వర్గీయ సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించి మహా జండావిష్కరణచేశారు. అనంతరం ఏజే రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని భారతదేశంలో ఫాసిస్టు బిజెపి పాలనకు చమర గీతం పాడాల్సిన రోజులు త్వరలో వస్తున్నాయన్నారు. భారతదేశంలో ఎన్నికలు దామాషా పద్ధతిలో నిర్వహించడం ద్వారా ప్రజాస్వామ్యం కాపాడబడుతుందని, అలా కాకుండా ఇప్పుడు ఎన్నికలకు కాకుండా జెమినీ ఎన్నికల పద్ధతిని తీసుకొస్తే రాజ్యాంగం మరింత ఖూనీ చేయబడుతుందని ఫెడరల్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందని కాబట్టి దాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. మహాసభలో చర్చించి అనేక సమస్యలపై తీర్మానాలు చేసి ఆ సమస్యలు పరిష్కారమయ్యే వరకు రాబోయే కాలంలో సిపిఎం సమరశీల పోరాటాలు చేస్తుందని తెలిపారు. బుగ్గ వాగు పరివాహక ప్రాంతం ఎంత అయితే ఉందో మొత్తంగా కరకట్ట నిర్మించాలని, ఆర్ అండ్ బి రోడ్డు సత్యనారాయణపురం రోడ్డుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని,బయ్యారం ఉక్కు పరిశ్రమ నిర్మించాలని తెలిపారు. సింగరేణిలో కొత్త భూగర్భ బావులు తీసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇల్లందును పారిశ్రామిక కేంద్రంగా గుర్తించాలని, ఇల్లందు ను రెవెన్యూ డివిజన్ గా చేసి ఇల్లందు ను కోమరారం, సుదిమళ్ల మండలాలుగా విభజన చేయాలని కోతులు కుక్కల,పందులు, దోమల బెడద నివారించాలని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజు స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీరు అందించాలని, డ్రైనేజీ శానిటేషన్ పనులు ప్రతినిత్యం చేయాలని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ,పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని ప్రభుత్వ భూమిలో 5ఏళ్ళ గా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజలకు తక్షణం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని తీర్మానాలు చేశారు. అనంతరం మహాసభలో నంబర్ టు బస్తీ శాఖ కార్యదర్శిగా సత్యనారాయణకోరి, ఇల్లందు పడ్ శాఖ కార్యదర్శిగా తాళ్లూరి పద్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ కార్యదర్శి అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్ ,మన్నె మోహన్ రావు , ఎస్ కే ఖాదర్ సుల్తానా,తాళ్లూరి పద్మ, వేణుగోపాల్, సత్యనారాయణ కోరి, నాగరాజు ,కోటేశ్వరరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జెన్ కో సివిల్ డైరెక్టర్ అజయ్‌ను కలిసిన విద్యుత్ కార్మిక సంఘం హెచ్ 58



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** కేటీపీఎస్ 5, 6 దశల ఏడవ దశ లలో జరుగుచున్న పనులను పరిశీలించడానికి విచ్చేసిన టిజి జెన్ కో డైరెక్టర్ సివిల్ , డైరెక్టర్ హెచ్ఆర్ అజయ్ ని కేటిపిఎస్ గెస్ట్ హౌస్‌లో టిఆర్‌వికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం కలిసారు. ఈ క్రమంలో విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యలపై డైరెక్టర్ హెచ్ఆర్ మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తానని, బోర్డు పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం జరుగుటకుతన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ శ్రీనివాస్, జన్కో ఉపాధ్యక్షులు ధర్మపురి నాగేశ్వర రావు జన్కో అసిస్టెంట్ సెక్రెటరీస్ తోట అనిల్ , బొల్లి వెంకట రమణ, కేటిపిఎస్ 7 వదశ రీజనల్ అధ్యక్షులు తోట కోటేశ్వర్ రావు ,రీజనల్ కార్యదర్శి ముత్యాల రాంబాబు, రీజనల్ ట్రెజరర్ అచ్చ కోటిలింగం, 5,6 దశల రీజనల్ అధ్యక్షులు కురిమెళ్ళ రవి కుమార్ ,కార్యదర్శి ఎండీ సుభాని ,రీజనల్ ట్రెజరర్ పి విజయ్ శంకర్ , రీజినల్ నాయకులు కాలువ రవికుమార్ యాదవ్, సంపత్ ,బ్రాంచ్ నాయకులు మహ్మద్ పఠాన్ ఖాన్, ఖమ్మం శ్రీను , వైటిపి ఎస్ రీజనల్ అధ్యక్షులు మల్లెల వీరనారాయణ ఆర్టిజన్ నాయకులు పిట్టల సతీష్ , యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీపై ప్రధానమంత్రిపై కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు సిగ్గుచేటు

### బిజెపి మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** బిజెపి పార్టీ మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు సిగ్గుచేటని బిజెపి మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ మీద అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. నాలుగు రోజుల క్రితం తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై వారి బంధువుల ఇళ్లల్లో జరిగిన ఈడి దర్యాప్తును కొంతమంది కాంగ్రెస్ నాయకులు మోడీ దాడులని అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇదే మంత్రి కొడుకు ఆరు నెలల క్రితం ఖరీదైన వాచీలను తీసుకువచ్చారని ఆరోపణలు రావడంతో పాటు ఈ విషయానికి సంబంధించి ఆధారాలతో ఫిర్యాదులు అందడం వల్లే కేంద్రం దర్యాప్తు సంస్థలు దర్యాప్తు చేయడం ప్రారంభించాయి. ఎవరైనా వ్యాపారస్తులు మీద తప్పుడు మార్గంలో వ్యాపారం చేస్తున్నారని కేంద్రం దర్యాప్తు సంస్థలకు ఆధారాలతో కూడిన ఫిర్యాదులు వస్తేఇటువంటి దర్యాప్తులు చేయడం సహజమే అందులో భాగంగానే సదరు మంత్రిపై ఈడి బృందం దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు మారకాల రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జంగా సత్యనారాయణ రెడ్డి, డీజే వైఎం మండల అధ్యక్షులు భూక్యా రాంపందు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్

**పినపాక సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న దసరా మెగా క్రికెట్ క్రీడాలు మంగళవారం ప్రారంభించారు. ఈ క్రీడలకు ముఖ్యఅతిథిగా ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ పాల్గొన్నారు. క్రీడాకారుల అందరికీ శుభాకాంక్షలు తెలిపి రిబ్బన్ కటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఇలాంటి క్రీడలను నిర్వహించడం చాలా మంచి ఆలోచన అన్నారు. ఎన్నో రకాల ఆటలు ఉన్నప్పటికీ క్రికెట్ క్రీడకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే అని అన్నారు. దసరా సెలవులు సందర్భంగా విద్యార్థులు క్రికెట్ ఆట ప్రాక్టీసు చేసుకోవడానికి ఈ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా క్రీడాకారులు, అభిమానులు వచ్చి మరి హాజరవుతున్నారని ఆయన అన్నారు. గోపాలరావుపేట క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రికెట్ టోర్నమెంట్ కు మొదటి రోజు ఏడూళ్ళ బయ్యారం పోలీస్ టీమ్, పినపాక ప్రెస్ క్లబ్ టీమ్ జట్ల మధ్య తొలి మ్యాచ్ ను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు తరలి రావడంతో ప్రాంగణం లో సందడి వాతావరణం నెలకొంది.



క్రీడాకారులకు , క్రీడాభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోపాల్రావుపేట క్రికెట్ యూత్ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోలేటి భవాని శంకర్, బుస్సి శ్రీనివాసరావు,సూర నరసింహారావు, అచ్చ నవీన్, పినపాక పాత్రికేయులు తోట గంగాధర్, బిల్లా నాగేంద్రబాబు, బూర శంకర్, అండెం యాకన్న, కట్ట శ్రీనివాస్ రావు, ప్రజా గాయకులు సిద్దెల హుస్సేన్, టోర్నీ నిర్వాహకులు జలగం అశోక్,కొంపెల్లి సంతోష్, గాడుదుల దిలీప్ కుమార్, కొంపెల్లి మల్లేష్, కొంపెల్లి నాగేశ్వరరావు, రేస్ కోటేశ్వరరావు గ్రామస్తులు ఊడుగుల ఐలయ్య,కొంపెల్లి నాగేశ్వరరావు, బండారి గిరి ప్రసాద్, అనిపెద్ది జంపయ్య బ్రదర్స్,డీజే టిల్లు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మోరంపూడి మృతికి మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు దిగ్భ్రాంతి..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) -** మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మారంపూడి వెంకటేశ్వరరావు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా వెంకటేశ్వరావు మరణ వార్త విని మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత 20 సంవత్సరాలుగా ఆయనతో ఉన్న స్నేహ సంబంధాలను ఆయన గుర్తు చేసుకున్నారు. నమ్ముకున్న పార్టీ సిద్ధాంతం కోసం వెనకడుగు వేయని మహా మొండి నాయకుడు వెంకటేశ్వరరావు అన్నారు. ఈ దిశలోనే ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అండర్ 14 క్రికెట్ ఆటల పోటీలకు ఎంపికైన కోయగూడెం పాఠశాల విద్యార్థి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలం కోయగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థి జరుపుల నిహాల్ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా లో అండర్ 14 క్రికెట్ ఆటల పోటీల్లోకి ఎంపికయ్యాడు. పాఠశాల హెచ్ఎం బి అమర్ సింగ్, పిడి మోతిలాల్ హర్షాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థి రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయిలో ఎంపికవ్వాలని కోరారు. విద్యార్థి ఈ నెలలో ఏడున జరిగే అండర్ 14 ఫైనల్ గేమ్ కి గద్వేల్ కి వెళ్లనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి నాగేశ్వరరావు, బి తారా బాయ్, రాజు, బాలరాజు, మోతిలాల్, రమాదేవి, జానకి, లక్ష్మీనారాయణ, కే .రాంబాబు, మంగమ్మ, బాల, హరిదాసు, వెంకటేశ్వర్లు, సామ్య



యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కిషోర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి ప్రోగ్రాంలో ఇంకా చాలా మంది విద్యార్థులను తీర్చిదిద్దుతామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలపడం జరిగింది.

# చదరంగంలో ఆల్ ఇండియా యూనివర్సిటీకి ప్రియదర్శిని విద్యార్థి ఎంపిక




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్) -** సెప్టెంబర్ 29, 30న వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో జరిగిన చదరంగం పోటీలో స్థానిక ప్రియదర్శిని కళాశాల విద్యార్థి బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న గణేష్ యూనివర్సిటీ లో ప్రథమ స్థానంలో నిలిచి ఆలిండియా యూనివర్సిటీకి ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భముగా మంగళవారం కళాశాలలో కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా ప్రత్యేకంగా అభినందిస్తూ చెన్నైలో జరిగే ఆలిండియా యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి కాకతీయ యూనివర్సిటీకి ,చదువుతున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పి.డి కాశిమల్ల రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంటు వ్యాధులపై శిక్షణ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి కీటక జనిత వ్యాధులు అంటు వ్యాధులు క్షయ కుష్టు వ్యాధులపై మంగళవారం శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రజలకు సోకే వ్యాధులలో కీటకాల ద్వారా ఒకరి నుంచి ఒకరికి వచ్చే వ్యాధుల శాతమే అధికంగా ఉంటుంది అని కాబట్టి కీటకాల ద్వారా వచ్చే వ్యాధులైన మలేరియా డెంగ్యూ గున్యా బోదకాలు మెదడువాపు టైఫాయిడ్ కలరా కామెర్లు ఆంత్రాక్స్ క్షయ వ్యాధి తదితర వ్యాధుల సోకే విధానం పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్యా పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, ఆరోగ్య



విస్తరణ అధికారి దేవా, హెల్త్ సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, కౌసల్య, సింగ్ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశంస పత్రం అందుకున్న టేకులపల్లి పంచాయతీ కార్యదర్శి




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రమైన టేకులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి దీప్తికి ఏకో బ్రిక్స్ కళారూపాలు తయారులో భాగంగా మండల ప్రజల, అధికారుల మన్ననలు పొందడంతో గుర్తించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మంగళవారం ప్రశంస పత్రాన్ని అందించి సత్కరించారు. ప్లాస్టిక్‌ను పల్లపు ప్రదేశాల్లో పారవేయడం లేదా పర్యావరణాన్ని కలుషితం చేయడం కంటే నిర్మాణ సామగ్రిగా ఉపయోగించడం ద్వారా, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడానికి పర్యావరణ ఇటుకలు దోహదం చేస్తాయి. ఇలా చేయడం ద్వారా, మహాసముద్రాలు ఇతర సహజ ప్రాంతాలను కలుషితం చేసే వన్యప్రాణులు, పర్యావరణ వ్యవస్థలకు ప్రమాదం కలిగించే ప్లాస్టిక్ పరిమాణాన్ని మనం తగ్గించవచ్చని ఎకో బ్రిక్స్ కళారూపాలను గుర్తించిన కలెక్టర్ ప్రశంస పత్రాన్ని అందించారు.

# దమ్మపేట హైస్కూల్ లో బతుకమ్మ సంబరాలు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-** పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి ఆధ్వర్యంలో బతకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాలలోని చదువుతున్న విద్యార్థినిలు బతుకమ్మ లను ఎత్తుకొని సందడి చేసారు. ఈ క్రమంలోనే పాఠశాలలకు సెలవలు ప్రకటించడంతో బాలికల చేత పాఠశాలలో బతకమ్మలను ఏర్పాటు చేయడం జరిగిందని హెచ్ ఎం తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు





## హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలం సీపీఎం

## ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే- అన్నవరపు కనకయ్య

## కాంగ్రెస్ గ్యారంటీ లకు గ్యారంటీ లేదు -భూక్యా విరభద్రం

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – దేశంలో కమ్యూనిజానికి అంతం లేదని,ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో మంగళవారం సీపీఎం గుండెపుడి గ్రామ శాఖ మహాసభ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి అన్నవరపు కనకయ్య,సిపిఎం పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ నాయకులు భూక్య వీరభద్రం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీతారాం ఏచూరిని స్మరిస్తూ పార్టీ సీనియర్ నాయకులు వల్లమల్ల సంజీవ రావు సిపిఎం పార్టీ పతకాన్ని ఆవిష్కరింరు.అనంతరం భానోత్ మధు సభా అధ్యక్షత వహించగా కనకయ్య మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం మత తత్వ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నలను తిప్పికొట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల నిరుద్యోగం, అవినీతి, అధిక ధరలు, పేదరికం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. అవినీతి ని అంతం చేస్తూ అవినీతి పరులు దాచుకున్న నల్లదనాన్ని పేద ప్రజలకు పంచుతానన్న ప్రధాని మోడీ ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దొడ్డి దారిన పార్లమెంట్ లో అమలు చేయాలని చుసిన బిజెపి కి రైతులు నిరసనలు దీక్షల ద్వారా భంగపాటు కలిగించారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని, ప్రజలకిచ్చిన హామీలను విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలనుంచి వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదన్నారు. ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణాలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీ లకు గ్యారెంటీ లేదన్నారు. గ్యారంటీ అమల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయిందన్నారు. రైతులకు రూ 2 లక్షల రుణ



మాఫీ కేవలం కొంతమందికే వర్తింప చేశారని, ప్రభుత్వం రైతులందరికి రుణ మాఫీ చేసామని గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ప్రభుత్వం ఆంక్షలను తొలగించి మాన్యూవల్ పహాణి ద్వారా రుణాలు పొందిన రైతులకు రుణ మాఫీ వర్తింపచెయ్యాలని డిమాండ్ చేసారు. మంత్రులు మధ్య సమన్వయ లోపంతో గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం కొరకు భద్రాద్రి జిల్లా రైతాంగం భూములు కోల్పోయిందని,ఆ ప్రాజెక్టు ద్వారా పారే నీళ్లు ఖమ్మం జిల్లాకు తరలించే ప్రయత్నం జిల్లా మంత్రులు చేస్తున్నారని అన్నారు. భద్రాద్రి జిల్లా రైతాంగం సీతారామ ప్రాజెక్టు నీటి కొరకు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పరిపాలన గాడి తప్పిందని అధికారుల పరిపాలన వల్ల సమస్యలు ఎక్కడ వేసినగొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయని తెలిపారు.అప్పులు చేసి పాలన చేయలేమని పంచాయతీ కార్యదర్శులు బహిరంగ ప్రకటన లు చేస్తున్నారని, ప్రభుత్వం పంచాయతీ లకు నిధులు కేటాయించి, వెంటనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, మండల కమిటీ సభ్యులు వల్ల మల్ల చందర్ రావు,గడిదేశీ కనకరత్నం,పద్దం సుగుణ, వల్ల మల్ల దానయ్య, అనగంటి సత్యనారాయణ, భూక్యా సురేష్, ఇస్లావత్ భద్రు, బోడ లక్ష్మ, భూక్యా సక్రు, బోడా అభిమిత్ర, జమ్మి యశ్వంత్, అరుణ, కుమారి, వసంత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ పాఠశాల వాహనాల డ్రైవర్లు

## విచ్చలవిడిగా డ్రైవ్ చేస్తున్నారని ఆరోపిస్తున్న గ్రామస్తులు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 21 :** మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలు తమ పాఠశాలకు పిల్లల్ని తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేసి డ్రైవర్ల ను నియమించారు. కానీ పిల్లల్ని ఎక్కించుకొని వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు డ్రైవర్లు విచ్చలవిడిగా డ్రైవింగ్ నిర్వహిస్తున్నారని మండలంలోని గ్రామస్తులు పలుమార్లు తెలియజేశారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో ఆ విషయంపై అంతగా దృష్టి సారించట్లేదని అన్నారు. మంగళవారం కప్పల బంధం సమీపంలోని బాలాజీ స్కూల్ బస్సు బత్తులపల్లి కి చెందిన ఎక్కిరాల గురవయ్య, ఎక్కిరాల జమలమ్మ దంపతులను ఢీకొట్టడంతో గతంలో జరిగిన సంఘటనలను గుర్తు చేస్తున్నారు. నిజం చెప్పాలంటే పాఠశాల యాజమాన్యాలు తరగతుల వారీగా, గ్రామపంచాయతీల వారిగా దగ్గరుండి బస్సు ఎక్కించేంత వరకే బాధ్యత ఉంటుంది. ఆ తరువాత పిల్లల్ని ఇంటికి చేర్చేంతవరకు పూర్తి బాధ్యతలు బస్సు డ్రైవర్ పైనే ఆధారపడి ఉంటుంది. ఈ క్రమంలో పిల్లలను సురక్షితంగా ఇంటికి చేర్చడానికి మితిమీరిన వేగం కానీ, విషక్షణరహితమైన డ్రైవింగ్ చేయకుండా తగు జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. కానీ వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయని తెలియ వచ్చింది. ఏది ఏమైనా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోకపోతే పలు ప్రమాదాలకు కారణమౌవుతారని అంటున్నారు. ఒక్క ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ లే కాకుండా కొంతమంది ద్విచక్ర వాహనదారులు మితిమీరిన వేగంతో ప్రమాద బారిన పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలో చాలానే ఉన్నాయి. ఎవరి ప్రాణాలకు వారే బాధ్యులని ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా నడుచుకోవాలని సూచిస్తున్నారు.

# జపాన్ ట్రాఫిక్ నియంత్రణలో పాదచారులకు ప్రాధాన్యత

## ప్రతిసారి మూడు వేల మంది దాటే షిబుయా క్రాసింగ్ ఒక అద్భుతం

## హైదరాబాద్ లో కూడా షిబుయా తరహా ట్రాఫిక్ నియంత్రణ : భట్టి విక్రమార్క మల్లు



**టోక్యో, మనమే సాక్ష్యం :::** మహానగర ట్రాఫిక్ నియంత్రణలో జపాన్ దేశం ఆదర్శప్రాయమని ముఖ్యంగా టోక్యో నగరంలో షిబుయా క్రాసింగ్ ఒక అద్భుతమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మూడు రోజుల జపాన్ పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం సాయంత్రం టోక్యో నగరంలో హచుకో రైల్వే స్టేషన్ వద్ద గల షిబుయా క్రాసింగ్ ను సందర్శించారు. ఒకేసారిగా 3,000 మంది బాటసారులు ఎటువంటి ఆటంకం లేకుండా రోడ్లు దాటడానికి చేసిన ఏర్పాటును ఆయన పరిశీలించారు. రోజుకు కనీసం 5 లక్షల మంది పాదచారులు ఒక్క చిన్న ప్రమాదం జరగకుండా ఈ రైల్వే , రోడ్డు కూడలి నుండి దాటుతుంటారని, ప్రపంచంలోనే ఇది అతి పెద్ద రక్షణతో కూడిన పాదచారుల క్రాసింగ్ అని ఆయన ప్రశంసించారు. హైదరాబాద్ లో అత్యంత రద్దీగా ఉండే కూడళ్లలో షిబుయా తరహా ట్రాఫిక్ నియంత్రణ పద్ధతిని అమలు జరపనున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. షిబుయా క్రాసింగ్ వద్ద భారత ఎంబసీ అధికారులు అక్కడ వినియోగిస్తున్న అత్యాధునిక సాంకేతికతను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ఈ సందర్శనలో పాల్గొన్నారు.

# నేటి నుండి డీఎస్సీ-2024 లోఎన్నికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

## జిల్లా విద్యాశాఖాధికారి.




**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** డీఎస్సీ 2024 ఫలితాలలో 1:3 నిష్పత్తిలో ఎన్నికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ఈనెల 2వ తేదీ నుండి 5 వరకు ప్రతిరోజూ ఉదయం 10.30 గంటలనుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల సింగరేణి ఉన్నత పాఠశాలలో జరుపబడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పేర్కొన్న సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. 1:3 నిష్పత్తిలో ఎన్నికైన అభ్యర్థులకు వారి సెల్ ఫోన్ కు మెసేజ్ లేదా మెయిల్ వస్తుంది. ఈ లిస్టు లో ఉన్నవారు మాత్రమే వెరిఫికేషన్ కు హాజరు కావాలి. వెరిఫికేషన్ కు వచ్చేటప్పుడు చెక్ లిస్టు స్వ దస్తూరి తో పూర్తి చేసుకొని రావాలి. చెక్లిస్ట్ తో పాటు అన్ని సర్టిఫికెట్స్ ఒరిజినల్ తో పాటుగా రెండు సెట్స్ జిరాక్స్ (గెజిటెడ్ అటెస్టేషన్ తో), ఒక పాస్ పోర్ట్ ఫోటో తో సహా రావాలి. తప్పనిసరిగా సెల్ఫోన్ కు వచ్చిన మెసేజ్ గాని లేదా మెయిల్ గాని చూపాలి.ఆన్లైన్ లో అప్లై చేసిన అప్లికేషన్ ప్రింట్ కాపీ, హాల్ టికెట్, టెట్ ర్యాంక్ కార్డు, తప్పనిసరిగా తీసుకొని రావాలి. 1:3 నిష్పత్తిలో ఎన్నికైన అభ్యర్థుల లిస్టు అన్ని మండల విద్యాశాఖ కార్యాలయాల్లో, మరియు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రదర్శింపబడుతుందని, అలాగే అన్ని గ్రూపులలో కూడా దీనిని పంపించడం జరుగుతుందని దీని ఆధారంగా అభ్యర్థులు ధ్రువ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని విద్యాశాఖ అధికారి సూచించారు.ధృవపత్రాల పరిశీలనకు 10 బృందాలను ఏర్పాటు చేశామని అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ఇచ్చిన సూచనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయించుకోవాలని సూచించారు.